# బైకును ఢీకొన్న లారీ

**ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు మృతి, షాద్‌నగర్ ముఖ్యకూడలిలో సంఘటన**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ముఖ్యకూడలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... చేవేళ్ల నియోజకవర్గం షాబాద్ మండలానికి చెందిన నీరటి కృష్ణయ్య షాద్‌నగర్ ముఖ్యకూడలిలో పరిగి రోడ్డు నుంచి పాతజాతీయ రహదారి వైపు వెళుతున్న లారీ కింద తన వాహనంతో పాటు పడిపోయాడు. దీంతో వెంటనే స్థానికులు తీవ్ర గాయాలైన ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండటే మార్గమధ్యంలోనే మృతి చెందారు. మృతుడు చౌదరిగూడ మండల గాలిగూడ గ్రామంలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రమాదానికి కారమైన లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## నేడు ఎదులాబాద్‌లో వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఎదులాబాద్‌లోని రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. దేవస్థాన ప్రాంగణంలోని అలంకరించిన కళ్యాణ మండపంలో శుక్రవారం రుక్మిణీ, సత్యభామ, శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణం నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్తలు అంబారీపేట అప్పలాచార్యులు, రాంప్రసాద్, వరద రాజుల ఆధ్వర్యంలో ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని మామిడి తోరణాలు, వివిధ రకాల పూలతో అలంకరించారు. గురువారం సేవా కాలం, ప్రాభోధకి ఆరగింపు, మంటప ప్రాకార సేవ, వైకుంఠోత్సవం (పరమ పదోత్సవం) ఆరగింపు, శు క్రవారం దయం 11 గంటలకు శ్రీస్వామి వారి తిరుకళ్యాణోత్సవం, ఊరేగింపు, 24న సేవా కాలం, ఆరగింపు, ప్రసాద గోష్ఠి, సాయంత్రం 6 గంటలకు స్వామి వారి విమాన రథోత్సవం, 25న చక్రతీర్థ స్నానము, ఆరగింపు తదితరులు పూజా కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ధర్మకర్తలు కోరారు. కళ్యాణం అనంతరం స్వామి, అమ్మవార్లకు ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు.



కొడంగల్‌లో విజయ సంకల్పయాత్ర సభలో మాట్లాడుతున్న బీజేపీ జాతీయ నాయకులు

## నరేంద్రమోదీతోనే దేశం అభివృద్ధి పథంలో..

**డికె.అరుణ, జితేందర్‌రెడ్డి, శాంతకుమార్**

**కొడంగల్,ఫిబ్రవరి 22ప్రభాతవార్త**

దేశం కోసం అహర్నిషలు శ్రమిస్తున్న ప్రధాని నరేంద్రమోదీతో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని, ఇందుకుగాను మనందరం కలసికట్టుగా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి మద్దతు తెలుపుతు సత్తా చాటాలని బీజేపీ జాతీయ నాయకులు డికె.అరుణ,జితేందర్‌రెడ్డి,శాంతకుమార్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీజేపీ చేపట్టిన విజయ సంకల్పయాత్ర గురువారం కొడంగల్‌కు చేరుకుంది.ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు మహబుబ్‌నగర్ పార్లమెంట్ స్థానం నుంచి బీజేపీ గెలుపొందితే వికారాబాద్-కృష్ణా రైల్వేలైన్,పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మార్గం సుగమమం అవుతుందన్నారు. కాంగ్రేస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసగించిందని ఆరోపించారు.ప్రస్తుతం పథకాలు అమలు కావాలంటే కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉంటే తప్ప అమలు సాధ్యపడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణా రాష్ట్రంలో అవినీతి పాలనతో దోచుకున్నారని ఎద్దేవా చేశారు.కేంద్ర ప్రభుత్వం సహకారం లేనిది తెలంగాణాలో అభివృద్ధి జరిగే అవకాశం లేదన్నారు.ప్రస్తుతం ప్రధాని మోదీ తెలంగాణా అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.అన్నిరంగాల్లో వెనుకబడిన కొడంగల్ ప్రాంతం నుంచి ప్రాతినిత్యం వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి అధిక నిధుల మంజూరీతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు.మూడో సారి కేంద్రంలో బీజేపీ గెలుపుతో నరేంద్రమోదీ ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మహబుబ్‌నగర్ జిల్లా కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాటం కొనసాగించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జీఓ అమలు కోసం తాము ఎంతో కృషి చేశామన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయ సంకల్ప యాత్రకు మద్దతు తెలుపడం అభినం దనీయమన్నారు.అంతకుముందు పట్టణంలో బీజేపీ నాయకులు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు పున్నచంద్ లాహోటి, బస్వరాజ్, హర్షవర్ధన్‌రెడ్డి, కుంద్రు నర్సిములు,బాబయ్యనాయుడు,బంటు రమేష్,రాకేష్,కే.చం ద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌లపై వీగిన అవిశ్వాసం





నాగారం మున్సిపాల్టీలో చైర్మన్,వైస్‌చైర్మన్ అవిశ్వాసం కోసం పాల్గొన్న ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, తదితరులు

**కీసర, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

నాగారం మున్సిపాల్టీ చైర్మన్, వైస్‌చైర్మన్‌లపై అవిశ్వాసం వీగిపోయింది. గురువారం నాగారం మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాసం కోసం సమావేశాన్ని ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 11గంటల నుంచి చైర్మన్‌పై ఉన్న అవిశ్వాసం, 12.30గంటలకు వైస్‌చైర్మన్‌పై ఉన్న అవిశ్వాసంకు కౌన్సిలర్లు ఎవరు కూడ హాజరు కాలేదని, వాయిదా వేసి 1గంట వరకు చైర్మన్‌పై, 2గంటల వరకు వైస్‌చైర్మన్‌పై సమయంను వాయిదాలు వేసినా సభ్యులు ఎవరు హాజరు కాకపోవటంతో ఇక చైర్మన్ కె.చంద్రారెడ్డిపై, వైస్‌చైర్మన్ మల్లేశ్‌యాదవ్‌లపై అవిశ్వాసం వీగిపోయిందని కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ అవిశ్వాసం వీగిపోయినట్లు నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్‌కుమార్, కీసర సిఐ వెంకటయ్య, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, ఎస్ఐ నాగరాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా విజయ సంకల్ప యాత్ర

**-బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివరాజ్**

**వికారాబాద్,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ నిర్వహించిన విజయ సంకల్ప యాత్ర వికారాబాద్ నియోజకవర్గం లోని, దారూర్ మండలం కేంద్రం, వికారాబాద్ పట్టణంలో విజయ వంతం అయ్యిందని బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివరాజ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయ సంకల్ప యాత్ర విజయవంతానికి కృషి చేసిన కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో చేవెళ్ల పార్లమెంట్ స్థానం అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. 60 రోజుల పాటు ఒక సైనికుల్లా పని చేసి చేవెళ్ల పార్లమెంటు గడ్డపై బీజేపీ జెండా ఎగుర వేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి మూడవ సారి మోడీ ప్రధాన మంత్రి ని చేయడంలో మన చేవెళ్ల ఎంపీ స్థానం ఉండేలా కృషి చేయాలని తెలిపారు. ఏవైనా లోటు పాట్లు ఉంట్లే సరిదిద్దుకుని ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు.

# తూంకుంటలో వీగిన అవిశ్వాసం

## సమావేశానికి కౌన్సిలర్లు గైర్హాజర్

## ప్రిసైడింగ్ అధికారి, మల్కాజ్‌గిరి ఆర్డీఓ వెల్లడి



తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రిసైడింగ్ అధికారి, మల్కాజ్‌గిరి ఆర్డీఓ శ్యాంప్రకాశ్, పాల్గొన్న కమిషనర్, తహసీల్దార్, టిపిఓ

**శామీర్‌పేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపాల్టీలో చైర్మన్ కె.రాజేశ్వర్‌రావుపై, వైస్ చైర్మన్ పి.వాణీవీరారెడ్డిలపై పెట్టిన అవిశ్వాస తీర్మాణం వీగిపోయింది. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలో వారిపై అవిశ్వాసం కోసం సమావేశంను ఏర్పాటు చేశారు. అయితే దీనికి ప్రిసైడింగ్ అధికారిగా, మల్కాజ్‌గిరి ఆర్డీఓ టి.శ్యాంప్రకాశ్ వ్యవరించారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారి, మల్కాజ్‌గిరి ఆర్డీఓ శ్యాంప్రకాశ్ విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావుపై, వైస్‌చైర్మన్ పి.వాణీవీరారెడ్డిలపై అవిశ్వాస తీర్మాణం పెడుతున్నట్లు 11మంది సభ్యులు (కౌన్సిలర్లు) సంతకాలు చేసి ఆ పత్రాలు జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు అందజేయటం జరిగిందన్నారు. అయితే దీనిపై 22న గురువారం అవిశ్వాసం కోసం ప్రత్యేక సమావేశంను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయంలో దీంతో గురువారం ఉదయం 11గంటల నుంచి 11.30గంటలకు వరకు చైర్మన్‌పై అవిశ్వాసం కోసం సమయం కేటాయించగ సభ్యులు ఎవరు కూడ హాజరు కాకపోవటంతో నిబంధనల ప్రకారం మధ్యాహ్నం 2గంటల వరకు వాయిదా వేశామన్నారు. అదే విధంగ 12.30 నుంచి 1గంట వరకు వైస్‌చైర్మన్‌పై అవిశ్వాసం కోసం సమయం కేటాయించగ సభ్యులు (కౌన్సిలర్లు) ఎవరు హాజరు కాకపోవటంతో మధ్యాహ్నం 3గంటల వరకు వాయిదా వేసినట్లు ఆ తరువాత మరో అరగంట పాటు వేచి ఉన్నట్లు ఆయన తెలిపారు. అయితే వాయిదా వేసినా చైర్మన్, వైస్‌చైర్మన్‌లపై అవిశ్వాసం తీర్మానం పెట్టటానికి అయితే సభ్యులు (కౌన్సిలర్లు) ఎవరు కూడ హాజరు కాలేదని దీంతో చైర్మన్, వైస్‌చైర్మన్‌లపై పెట్టిన అవిశ్వాస తీర్మాణం వీగిపోయిందని ప్రిసైడింగ్ అధికారి, మల్కాజ్‌గిరి ఆర్డీఓ శ్యాంప్రకాశ్ ప్రకటించారు. చైర్మన్, వైస్‌చైర్మన్‌లపై పెట్టిన అవిశ్వాస తీర్మాణం వీగిపోయిన నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓతో పాటు మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, తహీల్దార్ యాదగిరిరెడ్డి, టిపిఓ కరుణాకర్‌లు ఉన్నారు. ఇదీ ఇలా ఉండగ తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయంకు అవిశ్వాసం కోసం కౌన్సిలర్లు క్యాంపుల నుంచి వస్తారని భావించి ముందుస్తుగా మున్సిపల్ కార్యాలయం వద్ద భారీగ పోలీసు బందోబస్తును బారికేట్స్ ఏర్పాటు చేశారు. మేడ్చల్ జోన్ అడిషనల్ డిసిపి నరసింహారావు, పేట్‌బషీరాబాద్ ఎసిపి రాములు పర్యవేక్షణలో సిఐలు,ఎస్ఐలు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు జరిగింది. మున్సిపల్ కార్యాలయంకు అవిశ్వాసం కోసం కౌన్సిలర్లు వస్తారని ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3.30గంటల వరకు అధికారులు, పోలీసులు వేచి ఉన్నారు. 11మంది సభ్యులు (కౌన్సిలర్లు) అవిశ్వాస కార్యక్రమానికి ఎవరు కూడ హాజరు కాకపోవటంతో వీగిపోయింది. అవిశ్వాసంపై ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్‌పై, అవిశ్వాస తీర్మాణం నెగ్గాలంటే 11మంది కౌన్సిలర్లు హాజరు కావాల్సి ఉంది. అవిశ్వాసం పెట్టిన గ్రూపు కౌన్సిలర్ ఎస్.రజినివేణుగోపాల్‌రెడ్డి (క్యాంపులో)లో 9మంది కౌన్సిలర్లు ఉండగ, వీరికి మరొకరు క్యాంపునకు వెళ్లకుండ ఉండి స్థానికులుగ మరొక కౌన్సిలర్ మద్దతు ఉందని అనుకున్నప్పటికీ, నెగ్గటానికి మరొక కౌన్సిలరు తక్కువగా ఉండటంతో అవిశ్వాసం సమావేశానికి హాజరు కాకపోవటంతో వెళ్లలేని పరిస్థితి ఏర్పడి వీగిపోయినట్లు అయింది. ప్రధానంగా 1వ వార్డు కౌన్సిలర్ ఆర్.పూజభరత్‌సింగ్ అవిశ్వాసం కోసం సంతకం చేసి మరో (చైర్మన్) క్యాంపులో వెళ్లటంతో నమ్మించి మోసం చేశారని అసమ్మతి కౌన్సిలర్లు అందరు మండిపడ్డారు. తూంకుంట మున్సిపాల్టీలో 16మంది (చైర్మన్,వైస్‌చైర్మన్‌లతో) కౌన్సిలర్లు ఉన్నారు. అయితే చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు క్యాంపులో ఆమెతో పాటు 6మంది ఉండి వారు పాల్గొనలేదు. ఇక మిగిలిన వారి సంఖ్య 10మాత్రమే ఉండటంతో వీరిలో కూడ ఎవరు పాల్గొనకపోవటంతో అవిశ్వాసం వీగిపోయింది. తూంకుంటలో అవిశ్వాస ఘట్టం ఉత్కంఠత..కొనసాగి చివరకు కౌన్సిలర్లు (నెగ్గటానికి కోరం లేక) ఒకరు తక్కువగా ఉండి అసమ్మతి కౌన్సిలర్లు వారు ఎవరు కూడ పాల్గొనలేదని చెప్పవచ్చు. అయితే బిఆర్ఎస్‌లో రెండు వర్గాలుగ ఏర్పడి వేరువేరుగ క్యాంపులు నిర్వహించటం జరిగింది. అయితే రెండు క్యాంపుల్లోనూ బిఆర్ఎస్ వారితో కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఒక్కొక్క కౌన్సిలర్లు వారు ఉండటం, ఓ కౌన్సిలర్ బయట ఉండి మద్దతు ఇస్తానని క్యాంపులకు వెళ్లకపోవటం జరిగింది. చైర్మన్ రాజేశ్వర్‌రావు క్యాంపులో వైస్‌చైర్మన్ పి.వాణీవీరారెడ్డి, కె.సురేశ్, టి.హరిబాబు, పి.నర్సింగ్‌రావుగౌడ్, ఆర్.పూజ భరత్‌సింగ్ ఉన్నారు. ఇక అవిశ్వాసం కోరిన వారి క్యాంపులో కౌన్సిలర్లు ఎస్.రజినివేణుగోపాల్‌రెడ్డి, ఎస్.మధుసూదన్‌రెడ్డి, జి.లక్ష్మీకృష్ణారెడ్డి, బి.రాజుయాదవ్, పి.పాండు, కె.నర్సింగ్‌రావు, బి.యాదమ్మనర్సింగ్‌రావు, ఇ.ఉమశ్రీనివాస్, కె.ఉమఅంజనేయులు ఉన్నారు. ఇక ఏ క్యాంపునకు వెళ్లకుండ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్ (న్యూటల్‌గ) ఉండిపోయారు. 1వ వార్డు కౌన్సిలర్ ఆర్.పూజభరత్‌సింగ్ అవిశ్వాసం కోసం సంతకం పెట్టి వీరి వెంట లేకపోవటంతోనే అవిశ్వాసం వీగిపోయిందని బిఆర్ఎస్ అసమ్మతి వర్గం వారు ఆరోపించారు. తూంకుంటలో అవిశ్వాసం విషయం చర్చనీయాంశంగ మారి వీగిపోవటంతో ఇక ఉత్కంఠతకు తెరపడిందని చెప్పవచ్చు.

# పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, పాల్గొన్న అధికారులు

- పది పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు
- ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19వరకు ఇంటర్ పరీక్షలు
- మాస్ కాపీయింగ్‌కు అవకాశం ఇవ్వొద్దు

**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22,ప్రభాతవార్త :**10వ తరగతి ,ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్య లు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు.గురువారం పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని ఆయన సూచించారు.పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2వ తేది వరకు ఉదయం 9-30 నుండి నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 310 పరీక్ష కేంద్రాల్లో 13412 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో 6883 బాలురు కాగా 6477 మంది బాలికలు ఉన్నట్లు ఆయన తెలిపారు. గతంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులు కానీ 2300 మంది విద్యార్థులు జిల్లాలోని పరిగి,తాండూరు,కొడంగల్,వికారాబాద్,మోమిన్‌పేట మండలాల్లో 10 పరీక్షల కేంద్రాల్లో 1434 మంది బాలు,866 మంది బాలికలు పరీక్షలకు హాజరుకానున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**ఫిబ్రవరి 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు :**

ఫిబ్రవరి 28 నుండి 19వ తేది వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఇంటర్ పరీక్షలో 16823 మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో 7799 విద్యార్థులు ఉండగా ఇందులో జనరల్ 6447 ,వృత్తి విద్యలో 1352 మంది పరీక్షలు రాయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సరంలో 1352 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సరంలో 9024 మంది విద్యార్థులుండగా 7689 మంది జనరల్ కాగా 1335 మంది వృత్తి విద్య కోర్సుకు సంబంధించిన విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వివరించారు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచేందుకు 10 పోలీస్ స్టేషన్ల గుర్తించడం జరిగిందని పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్,వాచ్,ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు.పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం,సిబ్బంది,నియమించాలని వైద్యాధికారికి సూచించారు.అదేవిధంగా ఫర్నిచర్ ,తాగునీరు,విద్యుత్ సౌకర్యం,టాయిలెట్లు,ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో మురుగు కాలువలు శుభ్రపరచాలని పిచ్చి మొక్కలను తొలగించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందని అన్నారు.పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



**మాస్ కాపీయింగ్‌కు అవకాశం ఇవ్వొద్దు**

జిల్లాలో మాస్ కాపియింగ్‌కు అవకాశం ఇవ్వకూడదని కలెక్టర్ తెలిపారు.కాపీయింగ్ జరిగినట్లు సమాచారం అందితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు తప్పులు చేసి ఇబ్బందులు పడకుండా పరీక్షలు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు.పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం కంటే నాణ్యమైన ఫలితాలే అవసరమని కలెక్టర్ తెలిపారు.జిల్లా సమన్వయ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి,ఆర్డివో విజయ్ కుమారి,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, డీఈఓ రేణుకాదేవి,డిఎంహెచ్ఓ పల్వన్ కుమార్,విద్యుత్ శాఖ ఎస్.ఇ జయరాజు, ఆర్టిసి ట్రాఫిక్ ఇంచార్జీ మనోహర్ దాస్,డిటివో జస్వంత్ కుమార్,పోస్టల్ సిబ్బంది, మండల స్థాయి అధికారులు జూమ్‌లో పాల్గొన్నారు.



పోచారం మున్సిపల్ అత్యవసర సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

## చెత్త తరలింపు, పారిశుధ్యంకు రూ.85.75 లక్షలు కేటాయింపు

**పోచారం కౌన్సిల్ అత్యవసర తీర్మాణం**

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ కార్యాలయంలో గురువారం చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సర్వసభ్య సమావేశ ం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు పారిశుద్యం, చెత్త నిర్వహణకు సంబంధించి పలు అంశాలపై చర్చించి అవసరమైన తీర్మాణాలు ఆమోదించారు. యంనంపేట్ సర్వేనంబర్లు 137, 138 లోని డంపింగ్‌యార్డులో మంటలు చెలరేగి పొగ వెలువడిగా ఫిర్యాదు రావడంతో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులు డంపింగ్‌యార్డును సందర్శించి నోటీసు జారీ చేశారు. పీసీబీ అధికారులు చెత్తను లారీలలో జవహర్‌నగర్‌కు తరలించాలని నోటీసులో పేర్కొనడంతో తగిన నిర్ణయాలు తీసుకున్నారు. ఇంజనీరింగ్ విభాగం ద్వారా జవహర్‌నగర్ డంపింగ్‌యార్డుకు చెత్తను తరలించడానికి అంచనా వ్యయ ం రూ.30 లక్షలు, యంనంపేట్ డంపింగ్‌యార్డు స్థలానికి ఎంఎస్ శిట్లతో ఫెన్సింగ్ నిర్మాణానికి అంచనా వ్యయం రూ.50 లక్షలు మొత్తం వ్యయం 80 లక్షలు, పారిశుద్య విభాగానికి సంబంధించిన క్యాపులు, సున్నం, బ్లీచింగ్, గంపలు, గ్లౌజులు తదితర శానిటేషన్ సామాగ్రి కొనుగోలుకు రూ.5.75 లక్షలు కేటాయించారు. ఇందుకు అవసరమైన మొత్తం నిధులు రూ. 85.75 లక్షలను 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కేటాయిస్తూ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్డియానాయక్, కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్, బైరహేమ, మెట్టు బాల్‌రెడ్డి, బాలగొని వెంకటేశ్‌గౌడ్, బెజ్జంకి హరిప్రసాద్‌రావు, సుర్వి రవీందర్‌గౌడ్, అబ్బవతి సరిత, మోటుపల్లి పోచమ్మ, కోఆప్షన్ సభ్యులు అక్రమ్ ఆలీ, ఏఈ నరేశ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణీ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బడ్జెట్ రూ.13.10 కోట్లు..!

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

## నెలరోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్

## వచ్చే ఎండాకాలంలో ప్రజలకు నీటి ఎద్దడిలేకుండా చూడాలి

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూ.13.10కోట్లుగా కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ సమావేశంలో కమీషనర్ రవీంద్రసాగర్ బడ్జేట్‌ను ఉంచారు. మున్సిపాలిటీకి 2024-25 ఆర్థిక సంవత్సరానికి ట్యాక్సుల రూపేణ మున్సిపాలిటీకి రూ. 5.15కోట్లు, నాన్ ట్యాక్స్ రిసోర్సెస్ నుంచి రూ.2.28కోట్లు, వివిధ గ్రాంట్ల ద్వార రూ.5.55కోట్లు రానున్నాయని తెలిపారు. పట్టణ ప్రగతి నిధులు ఆరు నెలలుగా రాలేదని పేర్కొన్నారు. అదే విధంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సవరించిన బడ్జెట్‌ను కూడ కౌన్సిల్ ఏకగ్రావంగా ఆమోదించింది. గత ఆర్థిక సంవత్సరం ఆశించిన మేర గ్రాంట్లు రాకపోవడంతో బడ్జెట్‌ను సవరించినట్లు తెలిపారు.

**శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో పారిశుధ్యం అధ్వానంగా ఎందని అధికారులపై ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మండిపడ్డారు. మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థ లేక, వీదిలైట్లు వెలగక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు వచ్చే నెల రోజులపాటు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.అంబేద్కర్ చౌర స్తాలో నాలుగు రోడ్లు ఒకేచోట కలవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు దీనిపై చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ఆర్టిసి బస్టాప్‌లో ప్రయాణికులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని అదేవిదంగా మున్సిపాలిటీ ప్రజలకు వచ్చే ఎండాకాలంలో నీటి సమస్య ఉండకుండా చూడాలని సూచించారు.ప్రతీ వార్డులో అవసరమైన కరెంటు స్తం బాలు, లూజ్‌గాఉన్న కరెంటువైర్లను సరిచేయాలని చెప్పారు.





మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

## కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది

### - వేణుగోపాల్ స్వామి ధీమా



సికిం ంద్రాబాద్ భారత్ జూడో న్యాయ్ యాత్రను ప్రారంభించిన కాంగ్రెస్ నేత వేణుగోపాల్ స్వామి తదితరులు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కా ంగ్రెస్ సీనియర్ నేత సి.ఏ. వేణుగోపాల్ స్వామి ధీమా వ్యక్తం చేశారు. గురువారం పరేడ్ గ్రౌండ్ నుంచి మెట్టుగూడ చౌరస్తా వరకు నిర్వహించిన భారత్ జూడో న్యాయ్ యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 యేండ్ల బిజెపి పాలనలో దేశంలో అభివృద్ధి జరగలేదన్నారు. రాముడి పేరును అడ్డం పెట్టుకొని బిజెపి లబ్ధి పొందాలని చూస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కుల మతాలకు అతీతంగా మానవత్వం, సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉంటారని తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 304 ఎంపీ సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ తనకు కెటాయిస్తే 2 లక్షల మెజార్టీతో విజయం సాధిస్తామన్నారు.

## లాల్‌బజార్ మహంకాళి ఆలయాన్ని కబ్జా చేస్తే సహించేది లేదు : మురళీ, సరిత



లాల్‌బజార్ మహంకాళి ఆలయ పరిరక్షణ వేదికలో ప్రసంగిస్తున్న మురళీ ముదిరాజ్, బిజెపి నాయకురాలు నాగినేని సరిత తదితరులు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**
కంటోన్మెంట్ 7వ వార్డులోని లాల్ బజార్‌లోని చౌరస్తాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహంకాళి ఆలయ స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మురళీ ముదిరాజ్, బిజెపి నాయకురాలు నాగినేని సరితలు తెలిపారు. బుధవారం రాత్రి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 150 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయ స్థలాన్ని కొందరు వ్యక్తులు రెవెన్యూ, దేవదాయ శాఖ అధికారులకు ముడుపులు చెల్లించి ఆయా స్థలాలను రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని ఆరోపించారు. ప్రైవేట్ వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై, ఆలయ స్థలాన్ని అక్రమించుకునేందుకు చదును చేస్తున్నభూ కబ్జా దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లాల్‌బజార్ ప్రజలకు పార్టీలకు అతీతంగా ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించేందుకు ముందుకు రావాలి : భాగ్యశ్రీ**
**కంటోన్మెంట్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** మురికివాడల్లో నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులుప్యారసాని శ్యామ్‌కుమార్, భాగ్యశ్రీ తెలిపారు. మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం 7వ వార్డు పెద్ద కమేళాలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

**ఘనంగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయం శంకుస్థాపన..**



ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న బండి రమేష్

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**
కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్‌లో గల బాలాజీ నగర్‌లో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం శంకుస్థాపన కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్, కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరారావులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గూడెపు నాగరాజు, గొట్టిముక్కల భాస్కర్‌రావు, సాదుప్రతాప్‌రెడ్డి, ఆలయ ఫౌండర్, చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, ట్రెజరర్ చిత్త భాస్కర్, సెక్రటరీ ప్రభాకర్, సతీష్, జగదీష్, సింగంశెట్టి రాజు, సునీల్, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి నాయకులు కాంగ్రెస్‌లో చేరిక..

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**
కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్‌లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్‌బి డివిజన్‌కి చెందిన ఐఎన్‌టియుసి కార్మిక విభాగం నాయకులు మామిళ్ళ ఆనంద్ నాయి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ సమక్షంలో గురువారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆనంద్‌కి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ తరపున స్వాగతం పలుకుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మాజీ వైస్‌చైర్మన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేకల మండి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా : తలసాని



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న మేకల మండి ప్రభుత్వ పాఠశాల సాధన కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, హెచ్.ఎం.మల్లికార్జున్ రెడ్డి తదితరులు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**
మేకల మండి ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి ప్రత్యేక 65 లక్షల రూపాలయ నిధులను మంజూరు చేయాలని కోరుతూ ఆ పాఠశాల సాధన కమిటీ సభ్యులు జర్నలిస్టు ఇ.చంద్రశేఖర్, శేషగిరి రావు, నర్సింగ్‌రావ్, హెడ్ మాస్టర్, మల్లికార్జున్ రెడ్డిలు గురువారం సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం సమర్పించారు. పాఠశాల అభివృద్ధికి గతంలో కోటీ 80 లక్షలు మంజూరుచేయడం జరిగిందని ఆయన తెలిపారు. పెండింగ్ పనుల అభివృద్ధికి ఇన్‌ఛార్జి మంత్రి, జిల్లా కలెక్టర్‌కు లేఖ పంపి నిధులు విడుదల అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

# లష్కర్‌ను జిల్లాగా మార్చాలని లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు వినతి

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**
లష్కర్ జిల్లా సాధన కోసం తాము చేపట్టే పోరాటానికి మద్దతును ఇవ్వాలని లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కోరారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గాలతో నూతనంగా లష్కర్ జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో ఏర్పాటైన జిల్లా సాధన సభ్యులు గురువారం ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆయనను కలిసి వినతిపత్రాన్ని అందజేసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న హైదరాబాద్ జిల్లా పరిధి విస్తరించిన కారణంగా పరిపాలన సౌలభ్యం కోసం లష్కర్ జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు 40 జీహెచ్‌ఎంసీ డివిజన్‌లు నూతన జిల్లా పరిధిలో ఉన్నాయని వివరించారు. తమ పోరాటంలో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నుండి గెలుపొందిన కేంద్ర మంత్రిగా వ్యవహరిస్తున్న జి. కిషన్‌రెడ్డి హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రులతో పాటు ఈ ఏడు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలను కూడా కలిసి వినతిపత్రాలను అందజేయనున్నట్లు చెప్పారు. లష్కర్ జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకువెళతామని చెప్పారు. నూతన జిల్లా ఏర్పాటయ్యే వరకు అన్ని వర్గాల భాగస్వామ్యంతో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యాక్రమంలో సమితి ప్రధానకార్యాదర్శి సాదం బాలరాజ్ యాదవ్, ఉపాధ్యక్షుడు శైలేందర్, మిట్టపల్లి బాబురావు, రవీందర్‌సాగర్, కృష్ణ, అశోక్, సునిల్ ఇతర నేతలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు

## భారతీయ సంస్కృతికి ప్రతిబింబం సంస్కృతం : సంస్కృత అకాడమీ డైరెక్టర్ ఆచార్య నీలకంఠం

**రవీంద్రభారతి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**
ప్రాచీనకాలం నుండి భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా సంస్కృతం నిలిచిందని సంస్కృత అకాడమీ సంచాలకుడు ఆచార్య కొళ్ళోజ్జల నీలకంఠం అన్నారు. తెలుగు భాష, సాహిత్య వికాసానికి విశేష కృషిచేస్తున్న తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా వేదాలంకార ఆచార్య ముదిగంటి గోపాల్‌రెడ్డి సాహితీ పురస్కార ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. బొగ్గులకుంట సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య, ప్రాచీన వ్రాతప్రతుల గ్రంథాలయం పూర్వ సంచాలకుడు ఆచార్య శ్రీపాద సుబ్రహ్మణ్యం, ప్రముఖ రచయిత్రి, పరిశోధకురాలు డా. ముదిగంటి సుజాతారెడ్డి తదితరులు పాల్గొని ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కె.నీలకంఠంకు ముదిగంటి గోపాల్‌రెడ్డి సాహితీ పురస్కారం, 25వేల రూపాయల నగదు, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించి ప్రదానం చేశారు. సంస్కృతానికి భారతదేశం పుట్టినిల్లే అయినా విదేశీయులు మనకంటే ఎక్కువగా సంస్కృతాన్ని అధ్యయనం చేస్తున్నారని శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో అన్నారు. అయితే ఇతర భాషలకంటే సంస్కృతాన్ని అక్కున చేర్చుకొన్నది తెలుగుభాషేనని ఆనందాన్ని వ్యక్తపరిచారు. చెన్నయ్య సభకు స్వాగతం పలుకగా చివరిగా సాహితీ పురస్కార స్వీకర్త కె.నీలకంఠం ఆధునిక కాలంలో సంస్కృత భాష ప్రాధాన్యం అనే అంశంపై సవివర ప్రసంగం కావిస్తూ సంస్కృతాన్ని అధ్యయనం చేస్తే పలు శాస్త్రాలలో అవగాహన ఏర్పడుతుందని, అందుకే కేంద్రప్రభుత్వం నూతన విద్యా విధానంలో సంస్కృతానికి విశేష ప్రాధాన్యతనిచ్చిందని తెలిపారు.



నీలకంఠంను సాహితీ పురస్కారంతో సత్కరిస్తున్న శివారెడ్డి, సుబ్రహ్మణ్యం, సుజాతారెడ్డి, చెన్నయ్య

## విద్య సామాజిక న్యాయరంగాల్లో పూలే సేవలు చిరస్మరణీయం : వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్

### -ఒ.యూలో పూలే విగ్రహ ఆవిష్కరణ



ఒ.యూలో పూలే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వీసి ప్రొ.రవీందర్, రిజిస్టార్ ప్రొ.లక్ష్మీనారాయణ

**తార్నాక, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**
విద్య, సామాజిక న్యాయం, సమానత్వం కోసం మహాత్మా జ్యోతిబాపూలే సేవలు ఈ తరానికి ఆదర్శమని వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలోని మహాత్మ జ్యోతి బాపూలే రీసర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం పూలే విగ్రహవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొ.రవీందర్ మాట్లాడుతూ సామాజిక సాధికరత కోసం పూలే ఆశయాలను కొనసాగించాలన్నారు. సాధికారత, కోసం పాటుపడ్డ పూలే ఖ్యాతిని గౌవరించుకోవడం కోసం విగ్రహవిష్కరణ మైలు రాయిగా నిలుస్తుందన్నారు. మహాత్మా జ్యోతి బాపూలే రీసర్చ్ సెంటర్, బీసీ సెల్ డైరెక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో సమగ్ర, సాధికారత లక్ష్యంగా కృషి చేయాల్సిన అసరం ఉందన్నారు. ఇందుకోసం తమకు మద్దతుగా నిలుస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశంకు, ఫ్యాకల్టి సభ్యులకు కృతజ్ఞతలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ, మైనార్టీ సెల్ డైరెక్టర్ డా. సయ్యదా అజీమున్నీసా, బిఆఆర్‌అంబేద్కర్ రీసర్చ్ సెంటర్, ఎస్సీ,ఎస్టీ, సెల్ డైరెక్టర్ ప్రొ.మంగు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపల్‌లో వీగిపోయిన అవిశ్వాసం

### - హాజరుకాని చైర్మన్, ఆయన వర్గం
### - అవిశ్వాసంకు హాజరైన 10.మంది కౌన్సిలర్లు

**నార్సింగి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**
మణికొండ మున్సిపాలిటీలో 10.మంది కౌన్సిలర్లు చైర్మన్ కస్తూరి నరేందర్‌పై పెట్టిన "అవిశ్వాసం" వీగిపోయింది. ఈ మున్సిపాలిటీలో మొత్తం 20.మంది కౌన్సిలర్లు ఉండగా, 13.మంది కౌన్సిలర్లు అవిశ్వాసం సమావేశంకు హాజరవ్వాల్సి ఉంది. కానీ 10.మంది కౌన్సిలర్లు మాత్రమే హాజరవడంతో అధికారులు అవిశ్వాసం వీగిపోయినట్లు ప్రకటించారు. అధికారులు అధికార పార్టీ ఒత్తిడితో మాకు సమయం ఇవ్వలేకపోయారని, దీని వల్లనే మేము చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం వీగిపోయిందని కౌన్సిలర్లు తెలిపారు. అవిశ్వాసంలో మేము గెలుస్తామని భయపడ్డ చైర్మన్ నరేందర్ ఈ సమావేశానికి హాజరు అవ్వలేదని, గోవాలో క్యాంపు రాజకీయాలు నడుపుతున్నాడని ఆరోపించారు. తమకు పూర్తి మద్దతు లేకపోయినా కౌన్సిలర్లు అవిశ్వాసానికి వెళ్లి అబాసుపాలయ్యారని స్థానికులు చర్చించుకుంటున్నారు. మొదట కేవలం 8.మంది సభ్యులు రావడంతో అధికారులు సమావేశంను 12:30.గంటలకు వాయిదా వేశారు. అప్పుడు కేవలం 10. మంది మాత్రమే వచ్చారు. కోరం లేకపోవడంతో అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లు నవీన్, శైలజ, పద్మారావ్, వందన నాగేష్, హైమాంజలి, కావ్యశ్రీరాములు, నాగలక్ష్మీ, శ్వేతలు సమావేశం గది నుంచి బయటకు వచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీలో మెజారిటీ మావైపే ఉందని, ఇకపై చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలను సాగనివ్వబోమని హెచ్చరించారు. ప్రజలకు మేలు చేసే అభివృద్ధి పనులు మాత్రమే జరిగేలా చూస్తామని, అడ్డగోలు నిర్ణయాలకు చెక్ పెడ్తామని స్పష్టం చేశారు.



అవిశ్వాసం వీగిపోయిన తరువాత మణికొండ మున్సిపల్ కార్యాలయం ముందు నిల్చున్న కౌన్సిలర్ల దృశ్యం

**పై'చేయి' సాధించిన చైర్మన్ నరేందర్ :**
మణికొండ మున్సిపాలిటీలో చైర్మన్ నరేందర్ ముదిరాజ్ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయేలా చేసి, ఇక్కడ నాదే పై'చేయి' అని నిరూపించుకున్నాడు. తనపై పెట్టిన అవిశ్వాసం వీగిపోతుందని మొదటి నుంచి ఆయన తన అనుచరగణంతో చెబుతూనే ఉన్నారు. చివరికి ఆయన మాటలే నిజమయ్యాయి.

## అక్రమ కట్టడాలపై అధికారులు కన్నెర్ర..

### -ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలో గుర్తించిన అక్రమకట్టడాలు..
### -కలెక్టర్ ఆదేశాలతో కదిలిన రెవెన్యూ మున్సిపల్ యంత్రాంగం..
### -అక్రమ కట్టడాలు కూల్చివేత..



ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలో అక్రమ కట్టడాలు కూల్చివేస్తున్న అధికారులు

**దుండిగల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**
ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అక్రమ కట్టడాలపై ఎట్టకేలకు రెవెనూ , ఇరిగేషన్, మున్సిపల్ అధికార యంత్రాంగం కదిలింది. అక్రమ కట్టడాలను గుర్తించిన అధికారులు మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గురువారం దుండిగల్ చిన్నదామర చెరువులో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అక్రమ కట్టడాలను పోలీస్‌ల భారీ బందోబస్తుతో కూల్చివేశారు.

**అధికారాన్ని అడ్డంపెట్టుకుని..**
మాజీమంత్రి మల్లారెడ్డి అల్లుడు మల్కాజగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని దుండిగల్ మున్సిపాలిటీ, దుండిగల్ గ్రామం సర్వే నెంబర్ 405, 482, 484, 486, 488, 492లో గల లేకబడి 2811 చిన్న దామర చెరవును ఆక్రమించి సుమారు 20 ఎకరాల బఫర్, ఎఫ్‌టిఎల్‌లో శాశ్వత భవనాలు, షెడ్లు, పార్కింగ్, ప్లేగౌండ్ నిర్మాణాలను అడ్డదారిలో చేపట్టడంతో గుర్తించిన అధికారులు వాటిని గురువారం నేలమట్టం చేశారు.

**మర్రి అక్రమాలకు ముక్కుతాడు**
2007లో హైకోర్ట్‌లో నమోదైన కేసులలో భాగంగా హెచ్‌ఎండీఏ పరిధిలోని 13 చెరువులను పరిశీలించిన ప్రత్యేక న్యాయనిపుణుల కమిటీని ఏర్పాటు చేందింది అందులో భాగంగా హైకోర్ట్ ఆదేశాలమేరకు డిప్యూటీ సోలిసిటరీ జనరల్ ఆఫ్ ఇండియా ప్రవీణ్ కుమార్, గవర్నమెంట్ ప్లీడ్ శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాలతో గత వారంలో తనిఖీలు నిర్వహించింది. పత్రికలలో వరుస కథనాలతో స్పందించిన అధికారులు మర్రి రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించడంతో అక్రమ కట్టడాలకు ముక్కుతాడు వేసినట్లు అయ్యింది. ఏరోనాటికల్ కాలేజీలో ఎఫ్‌టిఎల్ బౌండ్రీలను ఏర్పాటు చేశారు.

## కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్‌గా రాజేంద్రప్రసాద్

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** ఆర్టీసిక్రాస్‌రోడ్స్ కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో ఆ శాఖ డిప్యూటీ కమిషనర్(డిసిఎల్)గా రాజేంద్రప్రసాద్ గురువారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం రాజేంద్రప్రసాద్ నల్లగొండ జిల్లాలో విధులు నిర్వహించగా ప్రస్తుతం ప్రభుత్వం హైదరాబాద్ నగరానికి బదిలీ చేసింది. ఇప్పటివరకు ఇక్కడ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసిన శ్యామ్‌సుందర్ జాజు నల్లగొండకు బదిలీచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తానని, కార్మిక సంఘాలు, యూనియన్‌లు సహకారం అందించాలన్నారు.

## కత్తితో పొడిచి రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణహత్య

**ఉప్పల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** పాత కక్షలతో రియల్ ఎస్టేట్ వ్యాపారిని పథకం ప్రకారం నిర్మానుషంగా ఉన్న ప్రాంతానికి పిలిపించి కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ ఆదర్శనగర్‌కు చెందిన పుస్తకాల శ్యామ్‌లాల్ కుమారుడు పి.సాయికుమార్ 43 సికింద్రాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. గతంలో ఉప్పల్‌లో ఉంటూ కారు క్రయ విక్రయాలు చేస్తుంటాడు. ఇదే క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి కూడా దిగినట్లు స్థానికులు తెలిపారు. కాగా బుధవారం రాత్రి 8.30 గంటల సమయంలో ఉప్పల్ జెన్‌ప్యాక్ వద్దకు రమ్మని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి పిలిపించారు. అనంతరం అతనితో గొడవ పడి కత్తితో తీవ్రంగా గాయపరిచి నిందితులు పరారైనట్లు తెలిపారు. గాయపడిన సాయికుమార్‌ను గాంధీ ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. పాత కక్షలతోనే హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు పలు కోణాలతో కేసు విచారిస్తున్నారు. మృతుడి సోదరుడు పి.సాయికిరణ్ ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితుల అరెస్టు..

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**
విద్యార్థులను టార్గెట్ చేస్తూ గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను ఎస్‌ఓటి టీం బాలానగర్ పోలీసులు కలిసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఐడిపిఎల్ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకులు విద్యార్థులు ఉన్న ప్రాంతానికి వెళ్ళి గంజాయిని విక్రయిస్తున్నారు. పక్కా సమాచారం అందుకున్న ఎస్‌ఓటి పోలీసులు బాలానగర్ పోలీసులు కలిసి బుధవారం రాత్రి ఐడిపిఎల్ ప్రాంతంలో దాడి చేశారు. గంజాయి విక్రయిస్తున్న ఇద్దరినీ అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 45వేల రూపాయల విలువ గల మూడు గ్రాముల గంజాయినీ స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నిందితుల నుండి మూడు సెల్‌ఫోన్లు, బైకును రికవరీ చేసుకున్నారు. ఈ మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఫిబ్రవరి 25న బాచుపల్లిలో సీనియర్ కబడ్డీ జట్టు ఎంపిక..

### మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రకటన..

**నిజాంపేట్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**
తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సెక్రటరీ జగదీశ్వర్ యాదవ్ ఆదేశాల మేరకు పురుషుల 70వ సీనియర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ చాంపియన్ షిప్ 2024 మార్చి2 నుంచి 4వరకు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌లో నిర్వహిస్తున్నారని జిల్లా సెక్రటరీ కాసాని వీరేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజగిరి జిల్లా సీనియర్ పరుషుల కబడ్డీ జట్టు ఎంపికలు ఫిబ్రవరి 25 ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు బాచుపల్లి కాసాని కబడ్డీ అకాడమీలో జరుగుతాయని మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జిల్లా సెక్రటరీ కాసాని వీరేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి సీనియర్ పురుషుల కబడ్డీ ఎంపికలలో పాల్గొనదలచిన అభ్యర్థులు మేడ్చల్ మల్కాజగిరి జిల్లా స్థానికత కలిగిన అభ్యర్థులై ఉండాలని, 85 కిలోల బరువు కలిగి ఉండాలని, ఆధార్‌తో పాటు 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలను జతచేయాలని పేర్కొన్నారు. ఎంపికైన మేడ్చల్ మల్కాజగిరి జిల్లా సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు 70వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పురుషుల పోటీలలో 2024 మార్చి2 నుంచి 4వరకు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌లో పాల్గొంటుందని పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా సీనియర్ కబడ్డీ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరింత సమాచారం కోసం చంద్రహాస్ 9908205333, షకీల్ 7396749998లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## విశ్వవ్యాప్తంగా వంశీరామరాజు చేస్తున్న సేవలు ప్రశంసనీయం

### -మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సిహెచ్.విద్యాసాగరరావు



వంశీ రామరాజును సత్కరిస్తున్న మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సిహెచ్.విద్యాసాగరరావు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**
వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు విశ్వవ్యాప్తంగా చేస్తున్న సేవలు ప్రశంసనీయమని మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సిహెచ్.విద్యాసాగరరావు అన్నారు. వంశీ సంస్థ పలు తెలుగు గ్రంథాలను ప్రచారించడం జరిగిందని గుర్తు చేశారు. తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్ అక్షరయాన్ అధినేత్రి ఇనంపూడి లక్ష్మి నిర్వహణలో వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజుకు భాషకు సేవకు గుర్తింపుగా అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతఊూ వంశీ రామరాజు తెలుగు భాషా రచయితలు, రచనలు వంశీ ప్రచారణలు ద్వారా ప్రోత్సహిస్తున్నారన్నారు. ఆయన భాషకు చేస్తున్న సేవకు గుర్తింపుగా ఆదరణ సత్కరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ పాల్గొన్నారు. వంశీ రామరాజుతో పాటు ప్రముఖ కవి అందెశ్రీ, నేటినిజం పత్రిక ఎడిటర్ బైసా దేవదాస్, రచయిత్రి బండ సరోజిని, డాక్టర్ చెన్నమనేని పద్మజ తదితరులను సత్కరించారు.

## 24న యూఎస్ఏ ఎడ్యుకేషన్ ఫెయిర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**
అమెరికాలో ఉన్నత విద్యఅభ్యసించే విద్యార్థులు కోసం యూనిస్కోలర్స్, యునిక్రెడ్స్ సంయుక్తంగా యూఎస్ఏ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించనుంది. ఈనెల 24న (శనివారం) సోమాజిగూడ రాజ్‌భవన్‌రోడ్డులోని యూనిస్కోలర్స్ ఆఫీసులో నిర్వహించనునట్లు ఆసంస్థ బిజినెస్‌హెడ్ రాజ్‌నున్న తెలిపారు. ఈమేరకు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎడ్యూకేషన్ ఫెయిర్‌కు సంబంధించిన పోస్టర్‌ను రీజినల్ మేనేజర్ రాజేష్ వెలమర్తి, గురుప్రీత్, సత్యజిత్, తేజస్విని, యునిక్రెడ్ రీజినల్ మేనేజర్ భవ్య బండ, శిఫలితో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాజ్‌నున్న మాట్లాడుతూ ఎడ్యూకేషన్ ఫెయిర్ ద్వారా అమెరికాలో చదవాలనుకుంటున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని అన్నారు. అమెరికాలో చదువుకునేందుకు అయ్యేఖర్చు, స్కాలర్‌షిప్, విద్య, ఉపాధి అవకాశాలు, విద్యావిధానం లో వస్తున్న మార్పులు వంటిఅంశాలను విద్యార్థులకు అడిగి తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఫిబ్రవరి 24 ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు ఎడ్యూకేషన్ ఫెయిర్ ఉంటుందని ఇందులో అమెరికాలోని దాదాపు 15యూనివర్సిటీలు, కళాశాలల ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు.

## మాతృభాష ఎన్నడూ మృతభాష కాదు



ప్రసంగిస్తున్న శ్రీవేంకటేశ్వరవిశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**
మాతృభాషను మాట్లాడే ప్రజలున్నంత కాలం అది మృతభాష కాదని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. గురువారం సాయంత్రం బాగ్‌లింగంపల్లిలోని ఎన్జీఓస్ నెట్‌వర్క్ కార్యాలయంలో భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ కవి, కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో కవిసమ్మేళనం, ప్రముఖ కవి శ్రీనివాస్‌గౌడ్ కథల సంపుటి 'మార్జినోళ్ళు' పుస్తక పరిచయ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా ఆచార్య కొలకలూరి ఇనాక్ ప్రసంగించారు. దేశభాషలందు తెలుగు లెస్స అన్నారు శ్రీకృష్ణదేవరాయలు, ఇక్కడ తెలుగు అని మాత్రమే కాదు, మాతృభాషపై ఆయనకున్న ప్రేమను కూడా చాటారన్నారు. ఎంతో మంది కవుల నోటి నుంచి జాలువారే పాటలు, మాటలు కూడా మాతృభాష సౌందర్యానికి ప్రతీకలుగా నిలుస్తుంటాయని, అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా అటువంటి కొన్ని విషయాలను గుర్తు చేసుకున్నారు. అమ్మభాషనుగౌరవించని జీవితం వృధా అంటారు పెద్దలు, అంతేకాదు కొన్ని అంతార్జాతీయ పోకడలు నేపథ్యంలో మాతృభాషను పరిరక్షించుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారన్నారు. ప్రముఖ సంఘసేవకులు డాక్టర్ అరిగపూడి విజయకుమార్ తెలుగు భాషా సాహిత్యాలకు చేస్తున్న కృషి అనితరసాధ్యమని అన్నారు.

## తనను మోసం చేసిన వ్యక్తిపై కేసు పెట్టిన యువతి

**నార్సింగి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ప్రేమించాను... పెళ్లి చేసుకుంటాను... నువ్వు లేకపోతే నేను లేనని నమ్మ బలికాడు... పెద్దల సమక్షంలో ఎంగేజ్‌మెంట్ కూడా చేసుకున్నాడు. ఈ క్రమంలో సదరు యువతిని శారీరకంగా వాడుకున్నాడు. ఆమెపై మోజు తీరడడంతో, మరో యువతిని పెళ్లి చేసుకున్నాడు. దీంతో తనకు అన్యాయం చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, న్యాయం చేయాలని కోరుతూ ఓ 31.ఏళ్ల యువతి నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు బాధిత యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగిలో ఉంటున్న సంపత్ వినయ్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అమ్మాయిని మోసం చేసిన వ్యక్తి, బిగ్‌బాస్ ఫేమ్ షణ్ముఖ్ సోదరుడని పోలీసులు తెలిపారు.

## పోలీసుల కళ్లుగప్పి నిందితుడు పరార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** మలమూత్రవిసర్జనకు వెళ్తానని చెప్పి పోలీసుల కళ్లుగప్పి స్టేషన్‌నుంచి నిందితుడు పారిపోయిన ఘటన గురువారం తెల్లవారుజామున పంజాగుట్టపిఎస్‌లో చోటు చేసుకుంది. సికిద్రాబాద్ ప్రాంతంలో ఫుట్‌పాత్‌పై నివసించే టిల్లు అనే వ్యక్తి నిమ్స్ నూతన భవన నిర్మాణ ప్రాంతంలో గురువారం ఉదయం 3గంటల ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అక్కడే ఉన్న సెక్యూరిటీ అతడిని ఇక్కడికెందుకు వచ్చావని ప్రశ్నించాడు. దీంతో అతడు సరైన సమాధానం చెప్పకపోవడంతో అతనిపై అనుమానంతో పంజాగుట్ట పోలీసులకు సెక్యూరిటీ ఫిర్యాదు చేశాడు. దీంతో టిల్లును స్టేషన్‌కు తీసుకెళ్ళిన పోలీసులు స్టేషన్‌లోని ఓపక్క కూర్చోబెట్టారు. దీంతో బాత్రూమ్ వెళ్లొస్తానని అక్కడే ఉన్న కానిస్టేబుల్‌కు చెప్పి తెల్లవారుజామున 5గంటల ప్రాంతంలో టిల్లు పారిపోయాడు. ఈనేపథ్యంలో నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే ఇప్పుడు ఎలాంటి దొంగతనం జరగలేదని అనుమానస్పందంగానే స్టేషన్‌కు తీసువచ్చామన్న పోలీసు లు గతంలో టిల్లుపై స్నాప్‌దొంగతనాల కేసులు ఉన్నాయని తెలిపారు.



నందిగామలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

## బ్రహ్మంగారి బోధనలు ఆచరణీయం

**ప్రముఖ సామాజికవేత తాండ్ర గోపాల్ రెడ్డి**

**నందిగామ,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** లోక కళ్యాణం కోసం అవతరించిన మహా పురుషులలో వీరబ్రహ్మేంద్రస్వామి ఒకరి ఆ యుగపుని బోధనలు ఆచరణీయమని ప్రముఖ సామాజికవేత్త తాండ్ర గోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నందిగామ మండల కేంద్రంలోఉన్న శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణ మహోత్స వంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారి కాలజ్ఞానపరమపవిత్రమని ఆయోగి పుంగవుని జీవితం ఆధునిక సమాజానికి ఆదర్శమని అన్నారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంపిటిసిలు కొమ్ముకృష్ణ దేప్లె కుమారస్వామి గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నరిసింహులు యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జిల్లెల్ల బాల్‌రెడ్డి అడ్వకేట్ రాఘవేందర్ చారి అంతయ్యా రాజేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాధిపై దృష్టి సారించాలి : ఎంపి

**నవాపేట్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** విద్యావంతులైన యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని పూలపల్లిలో పెట్రోల్ హబ్బును స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావం తులు ప్రభుత్వం ఉద్యోగం లక్ష్యంగా విద్యాభ్యాసం చేస్తారని ఈ నేపథ్యంలో సమయం వృథా పోతుందని అన్నారు. దీంతో విలువైన సమయంపై దాని ప్రభావం అధికంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నం చేస్తూనే స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

## పేదింటి పెళ్లికి పుస్తెమెట్టెలు అందజేత



నందిగామలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**కేశంపేట,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** పేదింటి ఆడపడుచు పెళ్లికి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గురువారం మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన హబ్బి బిక్షపతి హంసమ్మ కూతురు వివాహానికి గ్రామ తాజీ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి తల్లి విజయలక్ష్మి చేతుల మీదుగా పుస్తెమెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తండ్రా రుక్కరెడ్డి సిలివేరు చెంద్రుడు అబ్బీ శ్రీనివాస్ అబ్బీ శ్రీశైలం అబ్బీ మల్లేష్ గ్రామస్తులు పాల్గొనా న్నరు.

## విడతల వారిగా అన్ని సంక్షేమ పథకాలు అందజేస్తాం

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తదితరులు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని, విడతల వారిగా అన్ని సంక్షేమ పథకాలు త్వరలోనే అందజేస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 98 మంది కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ లబ్ధిదారులకు గురువారం షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో చెక్కులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి పూలమొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బన్సీలాల్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఎంపీటీసీలు భార్గవ్‌కుమార్, శ్రీశైలం, కౌన్సిలర్లు శ్రీనివాస్, శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ప్రభుత్వ అధికారులు, పార్టీ నాయకులు, వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



సమావేశంలో పాల్గొన్న అంగన్‌వాడీలు,సిఐటియు నాయకులు

**తాండూరు టౌన్ ఫిబ్రవరి22,ప్రభాతవార్త :** అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు.గురువారం తాండూరు పట్టన కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ హాజరై మా ట్లాడుతూ...అంగన్‌వాడీలు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరం కోసం సిఐటియు ఎల్లప్పుడు పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా అంగన్‌వాడీలు సమస్యల పరిష్కారం కోసం కనీ సం వేతనం 25వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 26న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్‌రేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తాండూరు ప్రాజెక్టు కమిటీ ఎన్నిక**

అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తాండూరు ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలుగా బాలమణి,ప్రధాన కార్యదర్శి బేబి, ఉపాధ్యక్షులు జయంతి,లలిత, రామానుజమ్మ,రాజేశ్వరి,సహాయ కార్యదర్శులు సుజాత,అంజమ్మ, మాణిమల, లక్ష్మి, సరస్వతి, శోభ, వాణి,కోశాధికారి, శశికళ, చంద్రకళలను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.



తిర్మలాపూర్‌లో సిసిరోడ్డు నిర్మాణపుపనుల శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి తదితరులు

## ప్రాధాన్యతక్రమంలో గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాస్తా : ఎమ్మెల్యే

**పూడూరు,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ప్రాధాన్యతక్రమంలో గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాస్తానని ఎమ్మెల్యే టి రాంమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్.దాని అనుబంధ గ్రామం రాకంచెర్లలో ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ క్రింద మంజూరీ అయిన రూ.9 లక్షల నిధులతో అంతర్గత సిసిరోడ్డు నిర్మాణపు పనుల శిలాఫలకాలను, అనంతరం తిర్మలాపూర్ గ్రామంలో యువతీ,యువకుల ఫిట్నెస్‌కోసం రాజేందర్,పాండు బ్రదర్స్ నిర్మించిన ఆర్‌పిబాస్ ఫిట్నెస్ సెంటర్‌ను గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు రవాణా సౌకర్యం కల్పించామని,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద ప్రతి పేదవాడికి ఉచితవైద్యసేవలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు.ప్రతి ఇంటికి 2వందల యూనిట్లవరకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఇప్పటికే వివరాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందని.వారంరోజుల్లో రూ.5వందలకే గ్యాస్ కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.యువత ఫిట్నెస్‌కోస్ సొంతఖర్చులతో సెంటర్‌ను నిర్మించిన రాజేందర్,పాండు బ్రదర్స్‌ను కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ సర్పంచ్ పెంటయ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల పిఏసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్,జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,ఎన్కెపల్లి మాజీ సర్పంచ్ జుబ్బురాములు,డైరెక్టర్ రాము,నాయకులు గోపాల్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేద్దాం

**మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ ముదిరాజ్**

**పెద్దేముల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తమ శక్తివంచన లేకుండా కృషిచేస్తామని ఆ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు జి.వెంకట్ ముదిరాజ్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లి, ఖానాపూర్, రెగొండి, కొండాపూర్,నెల్లిగడ్డతాండా, మదనంతాపూర్, దుగ్గాపూర్, చైతన్యనగర్ గ్రామాలలో గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ ముదిరాజ్‌మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారేంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక అమలు చేస్తోందని, ఇప్పటికే రెండు హామీలు అమలు అయ్యాయనిగుర్తుచేశారు. కాంగ్రెస్ హయంలోనే ఇందిరమ్మ ఇళ్ళు, పింఛన్లు, ఆరోగ్యశ్రీ,గ్రామాల అభివృద్ధి, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ తదితర పథకాలనుఅమలు చేయడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ధనిక తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత మాజీ సీఎం కేసిఆర్‌దేనని అన్నారు. సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని, అందుకు కాంగ్రెస్ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లొంక రాములు, రామక్రిష్ణ, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## కనువిందు చేస్తున్న మోదుగుపూలు



**నవాపేట్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త** పంట పొలాలగట్లు, రోడ్డుకు ఇరు ప్రక్కల బీడు భూముల్లో కాషాయపు వర్ణంలో మోదుగు పూలు కను విందు చేస్తున్నాయి. ఈ పూలలను గతం లో గ్రామీణ ప్రజలు హోలీ పండుగకు రంగోలిగా వాడుకునే వారు. పూలను కోసి ఎండబెట్టిన అనం తరం చూర్ణంగా చేసి ఆచూర్ణనాన్ని నీటిలో కలిసి హోలీ వేడుకల్లో రంగుగా వాడుకుని పండుగను ఆస్వాధించేవారని వయోజనులు గుర్తు చేస్తున్నారు. అదేవిధంగా ఔషధంగా కూడ వినియోగించే వారని చెబు తున్నారు. మండు టెండలో కనివిందు చేస్తున్న ఈ మోదుగు పూలను పట్టణవాసులు చూసి ఫోటోలు తీసుకోవడం పూలను కొనుకుని వెంట తీసుకువెళ్లే దృశ్యాలు కనిపిస్తుంటాయి. ప్రకృతి సహజంగా కనువిందు చేసే ఈ పూల సొగసు చూడతరమా అనే ఛందనంగా ఉంటాయి. పూల ను ప్రేమించే వారు వాటిని తనివితీరా ఆస్వాధిస్తారు. మోదుగు చెట్టు పూలతో పాటు మానవాళికి అన్నంపెట్టిన ఘనత కూడా ఈ చెట్టు ఆకు లకు ఉంది. గతంలో సహపంక్తి భోజనాలు ఈ ఆకులతో తయారు చేసి విస్తర్లలలో భోజనాలు చేసేవారు. అంతే కాకుండా పలచని ద్రవాన్ని కూ డా ఈ ఆకులతో తయారు చేసిన దొప్పల్లో సేవించేవారు. అంతేకా కుండా మోదుగు చెట్ల ద్వారా లక్క కూడా తయారు చేస్తారు. ఆటవీ ఖాఖలో ఈ చెట్టుకు ప్రాధాన్యత ఉంది. మోదుగుచెట్లను ఆట విశాఖ అనుమతులు లేకుండా నరికి వేయకూడదనే నిబంధనలు కూడా ఉన్నాయి. అంతే కాకుండా ప్లాస్టిక్ ప్లేట్లు లేక ముందు విస్తర్లు తయారు చేసి విక్రయించునే వారికి ఉపాధి కూడా అందించి ఘనత ఈ చెట్లకు ఉంది. ఈ చెట్లు అన్నిరకాల నెలల్లో సులువుగా పెరిగే అరుదైన మొక్క కావడ విశేషం.

## ఫైర్ సేఫ్టీపై గురుకుల విద్యార్థులకు అవగాహన

**జహీరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** మండలంలోని అల్గోల్ గ్రామ శివారులోని మైనార్టీ గురుకుల పాఠశాలలో గురువారం జహీరాబాద్ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ, విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమా దాలను నియంత్రించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రదర్శనల ద్వార విద్యార్థులకు చూపించారు. ఎమర్జెన్సీ కాల్ నంబర్ 101, ఇతర జాగ్రత్తలపై అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపాల్ కేయస్ జమీల్, జె రాములులు తెలిపారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ శ్రీనివాస్, ఫైర్‌మెన్ మహమ్మద్ రఫీయుద్దీన్, నాగార్జున, రహీమ్ పాష, ఇబ్రహీమ్, డిప్యూటీ వార్డెన్ సమీయుద్దీన్, స్టాఫ్ నర్స్ సోలోమాన్ రాజ్, ఇమ్రాన్, పీటి అనిల్, కాజిమ్, జూనియర్ అసిస్టెంట్లు సాగర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచార పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## పార్లమెంట్ కూడా మనదే...

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**యువజన కాంగ్రెస్ ఇంటింటి ప్రచార పోస్టర్లు విడుదల**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త) :** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, వంశీచంద్‌రెడ్డి ఘన విజయం సాధించడం తథ్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అందెమోహన్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఇంటింటి ప్రచార పోస్టర్లను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పార్టీ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారానికి ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చేరవేసేలా ప్రణాళిక రచించుకొని ముందుకు వెళ్లాలని యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు. అదే విధంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందెమోహన్ మాట్లా డుతూ... కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వంశీచంద్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి సంక్షేమ పథకాలను వివరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఖదీర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల రక్షణపై తల్లిదండ్రి బాధ్యత తీసుకోవాలి : సీడీపీఓ



అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ నాగమణి

**కొందుర్గు, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త) :** తమ పిల్లల రక్షణ పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా ఉండాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ షాద్‌నగర్ ప్రాజెక్టు అధికారి నాగమణి కోరారు. గురువారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో రక్షా భవన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వరనయంలో బాలల హక్కులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏర్పాటు చేసిన అవగామన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ బాలికలు బాగా చదివి మంచి ఉద్యోగాలను సాధించాలని కోరారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి బానుప్రకాష్ మాట్లాడుతూ... బాల్య వివాహలు, బాలల హక్కులు అక్రమ దత్తత, బాలల అక్రమ రవాణా బాల కార్మికులు, చెల్డ్ హెల్ప్ లైన్ 1098, బిక్షాటన, లింగం వివక్షలు, సేవ్ టచ్, ఆన్ సెఫ్ టచ్, చదువులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సకీనా నీస్సి అంగన్‌వాడీ టీచర్లు రేవతి, సంగీత, ప్రమీల ఉపాధ్యాయురాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీలో సుల్తాన్‌పూర్ పాఠశాల ప్రతిభ



క్వీజ్ పోటీలలో ప్రతిభను చాటి విజేతలైన సుల్తాన్‌పూర్ విద్యార్థులు

**బంట్వారం, ఫిబ్రవరి 22,(ప్రభాత వార్త ) :** గురువారం శిక్షణ ఫౌండేషన్ సంస్థ 2023-24విద్యా సంవత్సరంలో ప్రేరణ కార్యక్రమంలో భాగంగా కాంప్లెక్స్, మండల, జిల్లా స్థాయిలలో క్విజ్ పోటీలు నిర్వహించగ, సుల్తాన్‌పూర్ ఎంపీపీ విద్యార్థులు తమ ప్రతిభను చాటి, మండల స్థాయి పోటీలకు అర్హత సాదించారు. బంటారం కాంప్లెక్స్ స్థాయి క్విజ్ పోటీలో కాంప్లెక్స్ పరిధిలో గల వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల ప్రదానోపాద్యాయులు డి.శేఖర్ ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, ప్రధానోపద్యాయులు రామచంద్రయ్య, టీయూటీఎఫ్ అధ్యక్షుడు బి. సుదర్శన్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల మరియు శిక్షణ ఫౌండేషన్ సిబ్బంది కాశీనాథ్,నందిని,రాజు, నాగరాజు, భిమేశ్, సుధాకర్, అశోక్ పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్రష నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపోటములు సహజమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం ఆరుట్ల గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రీడలతో స్నేహాభావం పెరుగుతుందన్నారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడు తాయన్నారు. ఆయ న వెంట గ్రామశాఖ అధ్యక్షులు రావుల భాష, ఎంపిటిసి కావలి శ్రీని వాస్, నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్ తదితరులున్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు

## ఆలయ నిర్మాణం పేరుతో డబ్బులు వసూల్

**రెండు సంవత్సరాలుగా గుడి నిర్మాణం కోసం డబ్బులు వసూల్**
**ప్రారంభానికి నోచుకోని ఆలయ నిర్మాణ పనులు**
**వ్యక్తిని నిలదీసిన మండల ప్రజలు**
**ఇసుక కొరతతో ఆగుతున్న అభివృద్ధి పనులు**

**బషీరాబాద్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** ఇసుక కొరత మండలంలో పలు అభివృద్ధి పనుల్లో ఆగిపోతు న్నాయి. బషీరాబాద్ మండల అధికారులు ఇసుకకు అనుమతులు ఇస్తున్నప్పటికీ నవాంద్గి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గుడి నిర్మాణం కోసం డబ్బులు ఇవ్వాలంటూ అక్రమాలకు పాల్పడుతున్నాడని మండలవాసులు పేర్కొన్నారు. పూరి వివరాల్లోకి వెళితే నవాంద్గి వాగు నుంచి ఇసుక తరలించేందుకు రెవెన్యూ అధికారులు డీడీలు తీసుకుని అనుమతులు ఇస్తున్నారు. పలు అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వానికి డీడీ రూపంలో డబ్బులు చెల్లించిన యజమానులు నవాంద్గి నుంచి ఇసుక తరలిస్తుండగా ఆ గ్రామానికి చెందిన ప్రతాప్‌రెడ్డి ఆలయ నిర్మాంపేరుతో ఇసుక ట్రాక్టర్ ను అడ్డుకొని యజమాని నుంచి 500 రూపాయలు బలవంతంగా వసూలు చేస్తున్నాడని ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు ఆయన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలుగా తీసుకున్న డబ్బులతో గుడి నిర్మా ణ పనులు ఎందుకు ప్రారంభించలేదని కొంత మంది ఆయనను నిలదీశారు.ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం పెరిగిపోవడంతో ఇసుక అనుమతి దారులు బషీరాబాద్ తహసీల్దార్ నవాంద్గి గ్రామానికి వెళ్లి ప్ర జలతో మాట్లాడారు. యజమానులు ఇచ్చింది స్వీకరిం చాలని బలవంతం చేస్తూ అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

**ఇసుక అనుమతి దారులు ఆవేదన**

రెవెన్యూ అధికారులు నిర్ణయించిన ధర 700 రూపాయలు డిడి రూపంలో చెల్లిస్తున్నామన్నారు. అధికారులు నిర్ణయించిన ప్రదేశంలోనే ఇసుక తవ్వకాలు చేస్తుంటే ఆగ్రామానికి చెందిన ప్రతాప్‌రెడ్డి గుడి నిర్మాణం కోసం అదనంగా 500 రూపాయలు వసూలుకు పాల్పడు తున్నారని ఇసుక అనుమతి దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



డాక్టర్ జయశ్రీతో కలిసిన నూతన స్టాఫ్‌నర్సు సిబ్బంది

## ప్రభుత్వ ఆసుపత్రికి 14 మంది సిబ్బంది

**ఆమనగల్లు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** ఆమనగల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు పెద్ద మొత్తంలో నూతన సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది. 14 మంది స్టాఫ్‌నర్సులను కేటాయించగా 6గురు గాయత్రి, భూలక్ష్మి, సాయిలక్ష్మి, రేణుక, అనూష, జ్యోతి, మేరీలు గురువారం ఆసుపత్రిలో వైధికారిణి జయశ్రీ మంజులదేవి సమక్షంలో విధులలో చేరారు. అంకితభావంతో విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలను పొందాలని డాక్టర్ జయశ్రీ సూచించారు. ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి పెద్ద మొత్తంలో స్టాఫ్ నర్సులు రావడంతో కేఎన్ఆర్ సేవా దళం అధ్యక్షులు మెకానిక్‌బాబా హర్షం వ్యక్తం చేస్తూ సిబ్బంది రాకకు కృషి చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## దొంగల హల్‌చల్



ఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుల నుండి వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై బాల్‌రాంనాయక్

**ఆమనగల్లు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరుగుతున్న వరుస దొంగతనాలు ప్రజలను భయందోళ నలకు గురిచేస్తున్నాయి. గత నెలలో ఆమనగల్లు పట్టణంలో జరిగిన దొంగతనాన్ని మరవకముందే మళ్ళి దొంగలు అలజడి కావడంతో ప్రజలు తీవ్ర భయందోళనలకు లోనౌతున్నారు. కాగా మున్సిపాలిటీ పరిధిలోని పెంటతండాలో బుధవారం రాత్రి దొంగలు పడ్డట్లు ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. ఎస్సై బాల్‌రాంనాయక్ తెలిపిన కథనం ప్రకారం తండాకు చెందిన రఘురాం సొంత పనుల నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్ళారు. దీంతో అతని భార్య సమీపంలోని తన బంధువు ఇంట్లో నిద్రించేందుకు ఇంటికి తాళం వేసి వెళ్ళారు. మరుసటి రోజు వచ్చి చూసేసరికి తాళం విరగగొట్టి ఉండడాన్ని గమనించి ఆందోళనతో ఇంట్లోకి వెళ్ళి చూడగా, ఇంట్లో బీరువా తాళం పగుల గొట్టి ఉన్నట్లు గుర్తించారు. అందులో ఉంచిన 9గ్రాముల బంగారు చెవికమ్మలు, 20 తులాల కాళ్ళ పట్టీలు, కొంత డబ్బులు పోయినట్లు గుర్తించారు. అలాగే తండాలోని జాటావత్ మల్య, ఇస్లావత్ వాల్య ఇంటి తాళాలను పగుల గొట్టి కొంత సొమ్మును దొంగిలించినట్లు గుర్తించారు. ఈమేరకు ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## పిఎం కిసాన్ యోజన పథకం కొరకు రైతులు ఈకేవైసి తప్పనిసరి

**జిల్లా వ్యవసాయ అధికారి గీత**



**మొయినాబాద్, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** గ్రామాల్లోని వ్యవసాయం చేసుకునేటువంటి రైతులంతా పిఎం కిసాన్ యుజవన పథకం కొరకు ఈకేవైసి తప్పనిసరి చేయించుకోవాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి గీత రైతులకు సూచించారు. మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి మరియు తోల్కట్ట గ్రామాల రైతులను మండల వ్యవసాయ అధికారి రాగమ్మతో కలిసి రైతుల పంట పొలాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గీత మాట్లాడుతూ ప్రతి రైతు పిఎం కిసాన్ యోజన లబ్ధి కొరకు తప్పనిసరిగా ఈకేవైసీ నమోదు చేయించుకోవాలని తెలిపారు. మండలంలోని ఇంకా 150 మంది రైతులు ఈకేవైసీ నమోదు చేసుకోవాలని లేదంటే నష్టపోతారని తెలియజేశారు. దానితోపాటు రైతులు వేసిన వరి నాట్ల పొలాలను సందర్శించి ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరికి ఆగ్గి తెగులు తగిలే అవకాశం ఎక్కువగా ఉందని దాని యొక్క నివారణకు 0.6 గ్రాముల ట్రైసోలోజల్ లేదా 1.5మిల్లీలీటర్లకు ఎంతో ఏసో ప్రోత్రై అయోలిన్ లీటమీటికి పిచాకారి చేయాలని తెలియజేశారు. వరి యొక్క కాండం తాలుకు ఈ వాతావరణం అనుకూలంగా ఉంటుంది గనుక వరిపిలకలు పెట్టే సమయంలో కార్బోహైడ్ క్లోరైడ్ ఫోర్ జి ఎకరంకు 5 కిలోల తీసుకున్నట్లయితే రైతులు నష్టపోకుండా వారిని కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అదికారి రాగమ్మ, ఏఈవో కుమార్ రైతులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

**ములుగు, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త):** మద్యానికి బానిసైన వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ములుగు మండలం కొత్తూరు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ములుగు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు గ్రామానికి చెందిన చెట్టి నాగరాజు గౌడ్(30) కొన్ని రోజులుగా ఆర్థిక సమస్యల కారణంగా మద్యానికి బానిసై ప్రతి రోజు మద్యం తాగుతూ ఉండేవాడు. మద్యం తాగడం వల్ల ఎవరూ పని ఇవ్వకపోవడంతో డబ్బులకు ఇబ్బంది కలుగుతుందని మనస్థాపంతో జీవితంపై విరక్తిచెంది ఈనెల 16వ తేదీన ఇంటి వద్ద గడ్డి పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ములుగు పోలీసులు తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** చిన్నారులను కిడ్నాప్ చేస్తున్న గ్యాంగులు తిరుగుతున్నాయని వాల్పప్, సోషల్ మీడియిలో మెస్సేజీలు చూని ప్రజలు భయబ్రాంతులకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పట్టణ ఎస్ఐ ఎన్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురు వారం ఆయన మాట్లాడుతూ కొత్తగా, అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. అనుమానంతో వ్యక్తులపై దాడులు చేసి గాయపర్చవద్దని, చట్టాన్ని ఎవరై తమ చేతుల్లోకి తీసుకోకూడదని సూచించారు. దాడులు చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానితులు కానవస్తే పోలీసులకు సమాచారం అందించాలని, విచారణ జరిపి చట్టరీత్య చర్యలు పోలీసులు తీసుకుంటారని పేర్కొన్నారు.



ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

## అంగరంగ వైభవంగా చెన్నకేశవస్వామి కళ్యాణం

**కళ్యాణానికి హాజరైన ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి**

**కడ్తాల్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఉన్న శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారి కళ్యాణోత్సం కార్యక్రమం అత్యంత అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారా యణరెడ్డి, టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్,ప్రజా ప్రతినిధులు హాజరై తిలకించారు. అశేష ప్రజల మధ్య చెన్నకేశవ స్వామి కళ్యాణాన్ని ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం కళ్యాణానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ అభివృద్ధి కమిటి ఛైర్మన్ వేణుగోపాల్, పాలాది ఆంజనేయులు, సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, చెన్నకిషన్‌రెడ్డి, గూడూరు భాస్కర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహ, హన్మనాయక్, బిచ్చనాయక్, బిక్యానాయక్, చేగూరి వెంకటేష్, శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీఎత్తం రామలింగేశ్వర స్వామి

**ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ**



భూమిపూజ చేస్తున్న దృశ్యం

**కడ్తాల్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం బాలాజీనగర్ తండాలో (గుడి నిర్మాణదాత) నేనావత్ శివనాయక్ ఆధ్వర్యంలో గురువారం శ్రీశ్రీ ఎత్తం రామలింగేశ్వరస్వామి ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో బిచ్యభావోజీ, రాజు భావోజీ, కిరణ్‌భావోజీ, రవికుమార్, బిచ్య, సక్రునాయక్, రాజు, జైపాల్ నాయక్, కృష్ణ, పండు, రఘు, నరేష్, గోపాల్, తర్య, శ్రీను, నగేష్, చెన్నారం తండా, బాలాజీనగర్ గ్రామ పెద్దలు ఆలయ భూమిపూజలోపాల్గొన్నారు.

## ఆలయ అర్చకులకు అండగా ఉంటాం

**జిల్లా ఎంపిటిసిల సంఘం గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి**



అర్చకులకు రూ. 60వేల చెక్కును అందజేస్తున్న జిల్లా ఎంపిటిసిల సంఘం గౌరవాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి

**కడ్తాల్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో నిత్యపూజలు గావిస్తున్న అర్చకులకు అండగా ఉంటానని, ప్రతి సంవత్సరం రూ. 60 వేలు తాను వ్యక్తిగతంగా అందించడం జరుగుతుందని, జిల్లా ఎంపిటిసిల సంఘం గౌరవాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఉత్సవాలలో భాగంగా ఈ ఏడాదికి సంబంధించిన రూ. 60 వేలను ఆలయ అర్చకులకు గురువారం ఆయన అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయంలో పనిచేసే అర్చకులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు, తన జీవితాంతం ప్రతి సంవత్సరం రూ. 60 వేలు ఆలయ అర్చకులకు అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ వెంకటేష్ గుప్తా, పిసిసి సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్యానాయక్, ఆలయ ఛైర్మన్ ఆంజనేయులు, ఉత్సవ కమిటి ఛైర్మన్ వేణుగోపాల్, మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేష్, స్థానిక నాయకులు చెన్నకిషన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, జంగారెడ్డి, శాయిరెడ్డి, బాబు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలనా దినోత్సవం

**నర్సాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల కలిసి స్వయం పాలనా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.డిఈవోగా వినయ్, ఎంఈవో గా వెంకటేశ్, ప్రధానోపాధ్యాయులుగా విష్ణువర్ధన్ విధులు నిర్వహించగా ఉపా ధ్యాయులుగా శ్రీవాణి, సంధ్య, అంకిత, విజయలక్ష్మి, మనోహర్‌బాబు, రాజేందర్, రవీందర్, సాయికిరణ్, లక్ష్మణ్, మనీశ్వర్, మహేశ్‌లు విధులు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లయ్య, శివశంకర్, శ్రీనివాస్, జగదాంబ, ఉపేందర్, హైదర్, షరీఫ్, శివపార్వతి, నీలిమా, శేఖర్, ఆపరేటర్ కృష్ణ పాల్గొన్నారు.

### నర్సాపూర్ ప్రాథమిక పాఠశాల2 లో...

**నర్సాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రాథమిక పాఠశాల 2లో గురువారం ఘనంగా స్వయం పాలనా దినోత్సవం జరుపుకున్నారు. పాఠశాల 2 విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు భోదించడం జరి గింది. డిఈవోగా మాధవ్, ఎంఈవోగా జాహ్నవి, హెచ్‌ఎంగా చైతన్య, ఉపాధ్యాయులుగా దుర్గాభవాని, సిద్ధార్థ, జితేందర్, భవ్య, నవ్య, అభినయశ్రీ, అక్షిత, భవ్యశ్రీ, మనస్విని, అలీనా, మీనాజ్, జైనాబ్, అద్నాన్ లు వ్యవహ రించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు పలువురిని ఆకట్టుకుంది.పాఠశాల ప్రధా నోపాధ్యాయులు లాలు, ఉపాధ్యాయులు వాణిశ్రీ, కెవిఆర్ నాయుడు, ఊహి, మోహన్‌రావు, సునీత, అస్రా షాహిన్, బుష్రా ఫాతీమా, ఇంతియాజ్, అలీఖాన్, ఎంఐఎస్, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా ప్రదర్శన షురూ

దక్షిణభారతదేశం విశ్వసనీయ వారసత్వ ఆభరణాలబ్రాండ్ వుమ్మిడి బంగారుజ్యువెలర్స్ నగల ప్రదర్శన ఘనంగా ప్రారంభమైంది. రేపు కూడా ఈ ప్రదర్శన ఉంటుంది. వుమ్మిడి గోల్డ్‌జువెలర్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ అమరేంద్రన్ వుమ్మిడి ఎగ్జిబిషన్ వివరాలను పంచుకున్నారు.ఉదయం 11 నుంచి రాత్రి 8గంటలవరకు ప్రదర్శన ఉంటుంది.

# సీఎం రేవంత్‌రెడ్డి వికారాబాద్ నియోజకవర్గానికి ఒరగబెట్టిందేమి లేదు..

**బీజేపీ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి**

**వికారాబాద్,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వికారాబాద్ జిల్లా సొంత జిల్లా అని ఒగలమారి ప్రేమ ఒలక బోస్తున్నారని, ఇప్పటి వరకు జిల్లాలోని వికారాబాద్ నియోజకవర్గానికి మాత్రం ఒరగబెట్టిందేమి లేదని బీజేపీ జిల్లా అధ్యక్షులు కొకట్ మాధవరెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విజయ సంకల్ప యాత్రకు మంచి స్పందన వస్తుందని, 10 సంవత్సరాల మోదీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ యాత్ర సాగిస్తున్నామని తెలిపారు. మరోసారి నరేంద్ర మోడీని ప్రధానిగా చేయటానికి ప్రజలు స్పష్టమైన వైఖరితో ఉన్నారని అభిప్రాయ పడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీజేపీ విజయ సంకల్ప యాత్రను చూసి ఓర్వలేకపోతున్నారని పేర్కొన్నారు. కేంద్రం సహకారం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పని చేయలేదని ఉద్ఘాటించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఒప్పందం ఉందంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని, ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తు న్నారని తెలిపారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజ లకు అబద్ధాలు చెప్పి లబ్ధిపొందిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేసే సత్తా లేదని విమర్శించారు. లోక్ సభ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకే కోస్గి లో సీఎం సభ పెట్టారని అన్నారు. ఇప్పటికీ రైతుబంధు ఇవ్వటం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పద్ధతిని అ ను సరిస్తూ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. విభజన చట్టంలో కాంగ్రెస్ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పెట్టలేదని ఆయన ప్రశ్నించారు. పదే పదే సీఎం రేవంత్‌రెడ్డి తనది వికారాబాద్ జిల్లా అని చెబుతున్నారని, జిల్లాలో ఉన్న వికారాబాద్ నియోజ కవర్గానికి ఎం ఇస్తున్నారో చెప్పడం లేదని మండిపడ్డారు. నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం వికారాబాద్ నియోజకవర్గం వరకు పొడిగించి, ఈ ప్రాంత రైతులకు నీళ్ళు అందించాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ కాంగ్రెస్ నేతలు సోయి తెచ్చుకొని నీళ్ళు ఇచ్చేలా సీఎం రేవంత్‌రెడ్డిని కోరాలని సూచించారు. అటు గోదావరి నీళ్ళు రాక...ఇటు కృష్ణ నీళ్ళు రాక వికారాబాద్ జిల్లాలో సాగు భూములు బీడు భూములుగా మారుతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. సిఎం వెంటనే స్పందించి జిల్లాకు సాగు నీరు అం దించేందుకు కృషి చేయాలని, కొడంగల్ నియోజకవర్గం మాదిరి వికారాబాద్ నియోజకవర్గానికి సైతం ప్రత్యేక నిధులు కెటాయించి అభివృద్ధికి పాటు పడాలని డిమాండ్ చేశారు.

# ఆమనగల్లులో ట్రాఫిక్ ట్రబుల్

**అవగాహన లోపంతో పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలు**

**ఇష్టారాజ్యంగా రాకపోకలు**

**జాతీయ రహదారిపై నియంత్రించే వారు కరువు**

**ఆమనగల్లుకు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ మంజూరు చేయాలి**

**ఆమనగల్లు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు అధికమవుతున్నాయి. ట్రాఫిక్ నియంత్రణ లోపంతో రోడ్డు ప్రమాదాలకు గురౌతూ ఎందరో జీవితాలను బుగ్గిపాలు చేస్తున్నాయి. ప్రయాణాలపై అవగాహన కల్పించవలసిన శాఖలు అందుబాటులో లేకపోవడంతో ప్రమాదాలు దినదినం ఎక్కువ అవుతున్నాయని కానీ తగ్గడం లేదు. ఆమనగల్లు మండల కేంద్రంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని దశాబ్దాలుగా డిమాండ్ ఉన్నా పాలకులు సరైన రీతిలో స్పందించకపోవడంతో అది కార్యరూపం దాల్చకుండా ప్రతిపాదనలకే పరిమితం అయిపోయింది. ఆమనగల్లులో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే ఆమనగల్లుతోపాటు సరిహద్దు మండలాలైన మాడ్గుల, తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల మండలాల పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో కూడా ట్రాఫిక్ విభాగానికి ప్రయోజనకరంగా ఉంటుందని భావన బలంగా వినిపిస్తున్నది. దీని మూలంగా షాద్‌నగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌పై కూడా పనిభారం తగ్గి ఆశాఖ పని తీరు మరింత సులభతరంగా మారుతుందంటున్నారు పలువురులు. అలాగే హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారి కావడంతో తరచూ వివిఐపీలు, విఐపీలు, ప్రముఖులు ఈరహదారిపై రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఆమనగల్లులో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవసరం బలంగా వినిపిస్తున్నది. వివరాలలోకి వెళితే....,నాలుగు మండలాలకు ముఖ్య పట్టణంగా ఆమనగల్లు మండల కేంద్రం పేరు గాంచింది. పట్టణం మీదుగా హైదరాబాద్-శ్రీశైలం రహదారితోపాటు షాద్‌నగర్-మాల్ ప్రధాన రహదారి కలిగి ఉన్నది. దీంతో నిత్యం వేల సంఖ్యలో చిన్న, పెద్ద వాహనాలు తిరుగుతుంటాయి. రెండు వైపుల రహదారులు ఎప్పుడూ రద్దీగా దర్శనమిస్తుంటాయి. ముఖ్యంగా హైదరాబాద్-శ్రీశైలం రహదారిపై ప్రయాణాలు అధికంగా ఉంటాయి. అవగాహన లోపంతో హెల్మెట్ ధరించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్, అతివేగంతో వాహనాలు నడపడం, మైనార్టీల ఇష్టారాజ్యంగా ప్రయాణాలు, జాతీయ రహదారిపై అడ్డగోలు రాకపోకలు, పరిమితికి మించి వాహనాల సరుకుల రవాణా వంటి చర్యలు నిత్యం మనకు ఎదురవుతున్నాయి. ఆమనగల్లు, కడ్తాల పోలీస్‌స్టేషన్ పరిధిలో గతేడాది దాదాపు 40 పదుల రోడ్డు ప్రమాదాలు జరిగాయి. అందులో దాదాపు 30 మందికి పైగా అసువులు బారినట్లు రికార్డులు



ఆమనగల్లు రాజీవ్‌చౌరస్తాలో నిత్యం ఎదురౌతున్న ట్రాఫిక్ సమస్య దృశ్యం

నమోదయ్యాయి. ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే సిబ్బంది అందుబాటులో ఉంటూ పర్యవేక్షిస్తారు. ట్రాఫిక్ నియంత్రణ లేక రాజీవ్ చౌరస్తా వద్ద నాలుగువైపుల నుండి దూసుకువస్తున్న వాహనాల రాకపోకలను నియంత్రించే వారు కరువవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. నిర్లక్ష్యంతో కొన్ని వాహనాలు జనసంచారాన్ని ఖాతరు చేయకుండా దూసుకుపోతుండడం భయందోళనలు కల్గిస్తుంది. గతంలో ఇదే చౌరస్తాలో పలు ప్రమాదాలు జరిగాయి. కొంతమంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేసినా సంవత్సరాలు గడిచింది కానీ వాటిని ప్రారంభించరు. ఇటు పోలీస్‌శాఖ, అటు ట్రాఫిక్ శాఖలు నియంత్రించే బాధ్యతలను విస్మరించడంతో రాజీవ్ చౌరస్తా ప్రమాదాల కేంద్రంగా మారింది. అలాగే దినదినాభివృద్ధి చెందుతున్న ఆమనగల్లులో ట్రాఫిక్ ఔట్ పోస్టు ఏర్పాటు చేయాలని గతంలో ప్రయత్నాలు జరిగినా అవి కార్యరూపం దాల్చలేదు. కానీ రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ మూలంగా ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవశ్యకత అవసరమని సంబంధిత అధికారులు గుర్తించారు. ఔట్‌పోస్టు స్థానంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే నాలుగు మండలాలకు ప్రయోజనకరంగా ఉంటుందని, అంతేకాకుండా ప్రస్తుతం షాద్‌నగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌పై పనిభారం తగ్గుతుందని భావి స్తున్నారు. అవసరం ఉన్న చోట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం ఈ మధ్యనే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ట్రాఫిక్‌శాఖ అధికారులు ఆమనగల్లుతోపాటు ఇతర ప్రాంతాల పేర్ల ప్రతిపాదనలు పంపించినట్లు తెలుస్తుంది. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదిస్తే వెంటనే ఆమనగల్లులో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు అధికారులు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తుంది. కాగా ఆమనగల్లులో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు పాలకులు ప్రత్యేక చొరవ చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిత్యం రద్దీతో దర్శనమిచ్చే ఆమనగల్లు లోని ప్రధాన రహదారులు జాతీయ రహదారి 167(తిరుపతి-నంద్యాల) పూర్తి స్థాయిలో పనులు అయిపోతే రానున్న రోజులలో ట్రాఫిక్ సమస్య మరింత పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు. దీంతో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవసరం ఎంతైన ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## విజయ సంకల్పయాత్రను విజయవంతం చేద్దాం

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున్‌పాటిల్**

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ నిర్వ హిస్తున్న విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి కార్య కర్త సైనికుడిలా పనిచేయాల్సిన అవసరం ఉందని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్‌పాటిల్, మండల అధ్యక్షుడు ఓంకార్‌యాదవ్ అన్నారు. గురు వారం ముంగి గ్రామ శివారులోని ఆదిలక్ష్మి ఆశ్రమంలో ఓంకార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్‌పాటిల్ హాజరయ్యారు. కార్యక్రమనికి ముందు ఆశ్రమంలోని ఆదిలక్ష్మి అమ్మవారిని, పాండురంగ సమేత రుక్మిణి మాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఈదులపల్లి ఈరణ్ణ, నాయకులు బడశేషి శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో స్వపరిపాలన దినోత్సవం

**పాపన్నపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్‌గా షాహీద్ ఆఫ్రిది, అదనపు కలెక్టర్‌గా అక్షయ, జిల్లా విద్యాధికారిగా కీర్తన, డిప్యూటీ డీఈఓగా గోపిచంద్, ఏఎంవోగా శ్రీజ, మండల విద్యాధికారిగా చందన, నోడల్ అధికారిగా అఖిల, మండల ప్రత్యేక అధికారిగా విష్ణుతేజ, ప్రధానోపాధ్యాయులుగా రాకేష్, వంశీ, ఉపాధ్యాయులుగా త్రిష, లహరిక, భువన, వింధ్య, వికాస్, సోను, విష్ణు, వర్ష, మౌనికలు వ్యవహ రించారు. ఉత్తమ ప్రతిభ చాటిన ఉపాధ్యాయులైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ బహుమతులు అందించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది వెంకేశం, చంద్రమోహన్ పాల్గొన్నారు.

## శ్రీశైలంకు శివస్వాముల పాదయాత్ర

**మనూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** మండలంలోని తుమ్నూర్ గ్రామా నికి చెందిన శివస్వాములు గురువారం ఆంధ్రప్రదేశ్ లోని శ్రీశైలంలో భ్రమ రాంబతో కొలువున్న శ్రీమల్లికార్జునస్వామి ఆలయానికి పాదయాత్రగా పయ నమయ్యారు. నారాయణఖేడ్ శాసన సభ స్థానం నుంచి ఇటీవల ముగిసిన శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డిపై విజయం సాధించి శాసన సభ మెట్లు ఎక్కడంతో మొక్కుబడులు చెల్లించుకునేందుకు శ్రీశైలంకు పాదయాత్రగా వెళుతున్నట్లు శివస్వాములు పేర్కొన్నారు.

## మందు బాబులకు అడ్డాగా మారిన పాఠశాల వరండా

**నర్సాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నచింత కుంట గ్రామంలోగల పాఠశాల వరండా మందుబాబులకు అడ్డాగా మారింది. రాత్రి సమయా ల్లో గ్రామంలోని కొందరు మందు బాబులు ఈ పాఠశాల వరండాను ఎంచుకొని మద్యాన్ని తాగుతున్నా రని గ్రామస్తులు తెలిపారు. అంతే గాక తాగిన మద్యంసీసాలను తీసి వేయకుండా అలాగే ఉంచి వెళ్లడం జరుగుతందని తెలిపారు. ఇక్కడ మద్యం తాగుతుండటంతో చుట్టు పక్కలగలవారికి ఇబ్బం దికరంగా మారిందని తెలిపారు. ఈ మేరకు సంబందిత అధికారులు ఈ పాఠశాల వరండాలో మద్యం సేవిస్తున్న వారి పై తగిన చర్యలు తీసుకొని పాఠశాలలో వరండాలో మద్యం సేవించడం నిలిపివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ఘట్‌కేసర్ విద్యుత ఏడిఈ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఇడబ్ల్యుఎస్‌కాలనీ నాయకులు

## ఇడబ్ల్యుఎస్‌కాలనీ, పటేల్‌నగర్‌ల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీ, పటేల్‌నగర్‌లో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం నాయకులు ఘట్‌కేసర్ విద్యుత్ ఏడిఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఇ సతీష్‌కుమార్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈమేరకు ఇడబ్ల్యుఎస్‌కాలనీ అభివృద్ధి సంఘం అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, కార్యదర్శి పి.శశిధరణ్‌ల ఆధ్వర్యంలో నాయకులు ఏఈడి, ఏఇలను కలిసి సమస్యలను వివరించారు. మున్సిపల్ 9, 10 వార్డుల్లో ఇటీవల హబ్సిగూడ సర్కిల్ నుంచి టిఎస్ఎస్‌పిడిసీఎల్ ఎస్ఈతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్, వైఎస్‌చైర్మన్‌లు వచ్చి కాలనీల్లో కరెంట్ సమస్యలను అడిగి తెలుసుకున్నారని తెలిపారు. 9, 10 వార్డుల్లో 40 సంవత్సరాల క్రితం వేసిన కండక్టర్ వైర్లు రెగ్యులర్‌గా ఓవర్‌లోడ్ కారణంగా కాలిపోయి తెగిపోవడం జరుగుతుందని ఈవిషయాన్ని పరిశీలించి రీ-కండక్టర్ చేయాలని, సింగిల్ ఫేజ్ లైన్ త్రిఫేజ్ లైన్లుగా మార్చుడం, అవసరమైన చోట్ల ఇంటర్‌పోల్ స వేయాలని కోరారు. నాగయ్య ట్రాన్స్‌ఫార్మర్ నుంచి టెలిఫోన్ ఎక్చేంజీ వరకు పాతబడిన 8 మీటర్ల పోల్స్‌పైనా ఉండటం సిబ్బందికి, ప్రజలకు ఇబ్బందులు వస్తు న్నాయని తెలిపారు. హెచ్‌టీ, ఎల్‌టీ లైన్లు ఇండ్లకు తగులుతూ ఉం డటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని నివారణకు చెట్ల కొమ్మలు తొలగిం చాలని కోరారు. మాధవరెడ్డి స్మారక స్థూపం వద్ద లోఓల్టేజీ సమస్య ఉండ టంతో అదనంగా డిటిఆర్ వేయాలని, సంస్కృతి కళాశాల వద్ద మేడో కాలనీలో 25 కెవి బదులుగా 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్ వేయాలని, సింగిల్ ఫేజ్ లైన్లను త్రీఫేజ్‌గా మార్చాలని వారు విజ్ఞప్తి చేశారు. కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు అంజనేయులు, శశిధరణ్‌తో పాటు మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, నాయకులు జె.నాగభూషణచారి , బర్ల రాధాకృష్ణలు ఏడిఈ, ఏఈలను కలిశారు.

**మన అడువులను,జంతుజాలాన్ని**

# రక్షించుకుందాం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి22,ప్రభాతవార్త :** మన అడవులను, జంతుజాలాన్ని రక్షించుకుందాం,భవిష్యత్ తరాలకై వృక్ష,జంతు సంపదను పరిరక్షించుకుందామని జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రస్తుతం ఎండాకాలం ఎండలు తీవ్రమవుతున్న వేళ అడువులలో అగ్గి రాజుకోవడం సాధారణంగా జరుగుతుందని దానిని నివేదించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.ముఖ్యంగా వికారాబాద్ అడవులలో గడ్డి భూములు ఇలాంటి ఫారెస్ట్ ఫైర్ కి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండి తొందరగా తగలబడే అవకాశం ఉన్న గడ్డి అనంతగిరి, దామగుండం,తిప్పాపూర్,మోత్కుపల్లి అడువులలో కనిపిస్తాయన్నారు. ఫారెస్ట్ ఫైర్ వల్ల నేలపైన నివసించే సరీసృపాలు,కీటకాలు,చిన్న కుందేళ్లు మొదలయినవి తీవ్రంగా ప్రభావితం అవుతాయని శాకాహారులకు గడ్డి లభ్యత తగ్గి ఇబ్బంది పడతాయని చిన్న సైజులో గల మొక్కలు చనిపోతాయి. అయితే ప్రపంచ గుణాంకాల ప్రకారం 95శాతం వరకు మానవ తప్పిదాల వల్లనే అడవులలో అగ్గి రాజుకుంటుంటోంది.మిగిలిన 5శాతం మాత్రమే సహజ కారణాల వల్ల అడవులు తగలబడుతున్నాయి. బిడి, సిగరేట్‌లు తాగి అలానే పడవేయడం,అటవీ ప్రాంతాలలో వంటలు చేసుకోవడం లాంటి కారణాలు మానవ తప్పిదాలుగా మారుతున్నాయని తెలిపారు. అడవి అగ్గికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.అడువులలో ఈ మధ్య ఏర్పడుతున్న అగ్గిని ఫారెస్ట్ సిబ్బంది ఫైర్ బ్లోయర్స్ ద్వారా సమర్థవంతంగా మిగతా ప్రాంతాలకు విస్తరించకుండా ఆర్పుతున్నారని ఆధునిక పద్దతుల ద్వారా ఫైర్ అల్లర్ట్స్ ఫారెస్ట్ సిబ్బంది టీవి మొబైల్ ఫోన్‌లను వెంటనే సమాచారం చేరుతుందని తద్వారా ఎక్కడ అగ్గి రాజకుంటుందో అక్కడికి వెంటనే సిబ్బంది చేరి మండలను అర్పడం జరుగుతందని ఆయన తెలిపారు.

## వార్డు కౌన్సిలర్ ఆర్.పూజభరత్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్

**డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి**

**తూంకుంటలో నిరసనల వెల్లువ..ర్యాలీలు**



తూంకుంటలో కౌన్సిలర్ ఆర్.పూజభరత్‌సింగ్ తీరుకు వ్యతిరేకంగ నిరసన ర్యాలీ నిర్వహించిన కౌన్సిలర్ ఎస్.రజినివేణుగోపాల్‌రెడ్డి, ఎస్.మధుసూదన్‌రెడ్డి, గ్రామ నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త** తూంకుంట మున్సిపాల్టీ 1వ వార్డు కౌన్సిలర్ ఆర్.పూజభరత్‌సింగ్‌ను, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్.భరత్‌సింగ్‌ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో వారు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు, కాంగ్రెస్ పార్టీ నియమావళికి, సిద్దాంతాలకు విరుద్ధంగ కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిల్లే విధంగ ఇరువురు వ్యవరించినందున మేడ్చల్ నియోజకవర్గ నాయకులు, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, పార్టీ నాయకుల నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీ నుంచి ఆర్.పూజభరత్‌సింగ్‌లను సస్పెండ్ చేయటం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి కొమ్ముకాస్తున్నందున, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగ పనిచేస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో ప్రకటించారు.

### తూంకుంటలో అవిశ్వాసం విషయంలో మోసం..చేశారని నిరసన ర్యాలీ..

తూంకుంట మున్సిపాల్టీ చైర్మన్,వైస్‌చైర్మన్‌లపై అవిశ్వాసం పెట్టటానికి ముందుగా 11మంది కౌన్సిలర్లతో కలిసి 1వ వార్డు కౌన్సిలర్ ఆర్.పూజ భరత్‌సింగ్ ముందుగా సంతకం చేసి ఆ తరువాత వెనక్కి తిరగటం, మరో క్యాంపులో వెళ్లటం ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండ నమ్మించి మోసం చేశారని విమర్శిస్తూ తూంకుంట గ్రామంలో నిరసన ర్యాలీని బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పలువురు ఆరోపిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఫ్లెక్సీలు, బ్యానర్లు పట్టి వారి తీరును నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ తీసి నిరసనలు తెలిపారు. 3వ వార్డు కౌన్సిలర్ ఎస్.రజినివేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అవిశ్వాసం కోసం ముందుగా సంతకం చేసి తీరా మోసం చేశారని, బిఆర్ఎస్ వారి క్యాంపులో వెళ్లారని, ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని, మరో గ్రూపు వారికి అమ్ముడుపోయారని ఆమె ఆరోపించారు. మిగతా కౌన్సిలర్లు కూడ ఆర్.పూజభరత్‌సింగ్ తీరును విమర్శించారు. తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పి.లక్ష్మినారాయణ, మరి కొందరు కాంగ్రెస్ నాయకులు, పలువురు పాల్గొన్నారు.

### సమయ పాలన పాటించకుంటే చర్యలు తప్పవు : ఎంఇవో

**పాపన్నపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** సమయ పాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని మండల విద్యాధికారి నీలకంఠం హెచ్చ రించారు. గురువారం ఎల్లాపూర్, తమ్మాయిపల్లి, చీకోడ్, మల్లంపేట, కుర్తి వాడ పాఠశాలలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో జరుగుతున్న తొలిమెట్టు లక్ష్య కార్యక్రమం అమలు, ఉపాధ్యాయుల బోధన లను, రికార్డులను ఎంఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశా లల్లో ఎంఈఓ విద్యార్థులకు ప్రశ్నలు వేసి జవాబాలు రాబట్టుకున్నారు. 10 విద్యార్థులు రానున్న పరీక్షల్లో పాటించాల్సిన పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, రాజయ్య, గణేష్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో మీ సేవా కేంద్రం ప్రారంభం

**నర్సాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని విజేత స్కూల్ దగ్గర నూతనంగా మీ సేవా కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ ప్రత్యేక పూజలుచేసి కొబ్బరి కాయలు కొట్టి ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా నర్సాపూర్‌లో మీసేవా కేంద్రాలు సరిగా లేకపోవడంతో గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈమేరకు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా మీసేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ఈ సందర్భంగా మీసేవా నిర్వాహకులు మహేశ్ ను ఆయన అభినందించారు. ప్రజలు ప్రభుత్వ సేవలను ఈ మీసేవా కేంద్రం ద్వార సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

**నర్సాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** 10 వార్డులో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ అన్నారు. గురువారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులోని శ్రీరాంనగర్ కాలనీలో దుర్గప్పగారి అశోక్‌గౌడ్ సిసి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఈ సిసి రోడ్ల పనులను ఆ వార్డు కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్ తో కలిసి పరిశీలించడం జరి గింది. ఈ సిసి రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ ఈ వార్డులో సిసి రోడ్ల నిర్మా ణాలు లేక పోవడంతో ఈవాడ ప్రజలు అనేక అవస్థలు పడ్డారని తెలిపారు. ఈమేరకు మున్సిఫల్ నిధులు నుండి ఈ వార్డులో సిసి రోడ్లను వేయించడం జరుగుతుందని తెలిపారు.